1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
మంగళవారం | డిసెంబర్ 10. 2024 | www.navatelangana.com

వాహనదారులు పెండింగ్ చాలాన్లు చెల్లించాలి :ఎస్సై

నవతెలంగాణ -నవాబ్ పేట



నవాబు పేట మండల కేంద్రంలో వాహనదారులను ఎస్సై విక్రం సమక్షంలో తనిఖీని నిర్వహించారు. ఈసందర్భంగా వాహన దారులకు పెండింగ్ చాలాన్స్ చెల్లించాలని సూచించారు. దీంతోపాటు వాహనాలకు సంబ ంధించిన ఇన్సూరెన్స్ లైసెన్సు తణీఖీ చేశారు మైనర్ లకు వాహనాలు ఇవ్వద్దని యజమానులకు సూచించారు. ఇన్సూరెన్స్, లైసెన్సు , రోడ్డు టాక్స్ పోల్యూ షన్ లేని వాహనాలకు చలానా విధించి జరిమానా చెల్లించాలని సూచి ంచారు.డ్రంక్ అండ్ డ్రైవ్ ముగ్గురు డ్రైవింగ్ సంబంధించిన వాహనదారులకు చాలానాలు విధించారు ఈ కార్యక్రమంలో సిబ్బంది ఉన్నారు.

నేడు చలో హైదరాబాద్

నవ తెలంగాణ మహబూబ్ నగర్



ఆశ వర్కర్ల జీతాలు పెంచాలని మంగళవారం నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమం విజయవంతం చేయాలని తెలంగాణ హెల్త్ కమ్యూనిటీ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. సోమవారం డిఎంఅండ్‌హెచ్ ఓ డాక్టర్ కృష్ణకు వినతి పత్రం ఇచ్చారు. గత 19 సంవత్సరాలుగా ఆశావర్కర్లు ఎన్నో రకాల సర్వేలు చేస్తూ, ప్రజలకు అవసరమైన వైద్యం అందదిస్తున్నారని వారు తెలిపారు. పారితోషికాలిస్తూ ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని, కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఆశాలకు 18 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. హామీని అమలు చేయాలని కోరుతూ, లెప్రసీ బకాయి డబ్బులు ఇవ్వాలని మంగళవారం చలో హైదరాబాద్ కార్యక్రమం కమిషనరేట్ చేపట్టారని కోరారు. దీనిని దిగ్విజయం చేయాలని కోరుతూ అనుమతిని కోరుతూ డాక్టర్ కృష్ణ సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమూర్తి ,ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి సాధన, యాదమ్మ, పద్మ మహాలక్ష్మి వినతి పత్రం వారు తెలిపారు. జిల్లాలోని ఆశాలందరూ పెద్ద ఎత్తున హైదరాబాదులోని కమిషనరేటుకు తరలి రావాలని విజ్ఞప్తి చేశారు.

బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ జడ్చర్ల

బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలి బీసీ జాగృతి సేన కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయకుమార్ అన్నారు. జడ్చర్ల మండల కేంద్రం లోని మండలవిద్యా వనరుల కేంద్రం ఆవరణలో బీసీ జాగృతి సేన మండల నాయకుల సమావేశంలో బీసీ జాగృతి సేన కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయకుమార్ మండలఅధ్యక్షులు బొల్లెమోని నిరంజన్, ప్రధానకార్యదర్శి గొడుగు నర్సిములు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి చట్టబద్ధత కల్పించి కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ప్రకటించిన విధంగా ప్రతి వార్షిక బడ్జెట్లో బీసీల సమగ్ర అభివృద్ధికి 30 వేల కోట్లు కేటాయించాలని కోరారు. బీసీ కార్పొరేషన్ బీసీ ఫెడరేషన్ ల ద్వారా బీసీ సామాజిక వర్గానికి చెందిన నిరుద్యోగ యువతకు 100శాతం రాయితీతో రుణాలు అందించి ఉపాధి కల్పించాలన్నారు. గురుకుల పాఠశాలల ను సంబంధిత అధికారులు తనిఖీ చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య నాణ్యమైన భోజనం అందించాలన్నారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొల్లెమోని నిరంజన్, మండల ప్రధాన కార్యదర్శి గొడుగు నరసింహులు, కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయకుమార్,కట్ట మురళి, శివ శంకర్,పట్టణ ప్రధాన కార్యదర్శి, వెంకటేష్, మండల ప్రచార కార్యదర్శి రాములు, మండల సహాయ కార్యదర్శి చెన్నయ్య, శివనాయి,జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడలు విజయవంతం చేద్దాం

- కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ- రాజాపూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ క్రీడా పోటీలకు రాజాపూర్ మండల కేంద్రం ముస్తాబ వుతోంది. ఈనెల 10, 11వ తేదీల్లో నిర్వహించే ఈ క్రీడలను మండల యువకులు, క్రీడాకారులు సద్విని యోగం చేసుకుని తమ తమ ప్రతిభను కనబరచాలని పలువురు పేర్కొన్నారు. క్రీడలు విజయవంతం అయ్యేం దుకు కాంగ్రెస్ రాజాపూర్ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్ తన వంతుగా 10వేల చేయూతను అందించగా, మరో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కల్లేపల్లి భరత్ కుమార్ రెడ్డి 10వేలు అందజేశారు. అలాగే రాజాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వనపర్తి నరహరి 5000 అందించగా, రాజాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోనెల రమేష్ 5000 రూపాయలు తన వంతుగా సహాయం అందించి క్రీడలను విజయవంతం అయ్యేందుకు కృషి చేస్తున్నట్టు వారు తెలిపారు.మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన క్రీడాకారులు, యువకులు ఈ క్రీడల్లో పాల్గొని తమ తమ ప్రతిభను చాటాలన్నారు.కార్యక్రమంలోఎమ్మార్వో విద్యాసాగర్ రెడ్డి,ఎంపీడీవో మచ్చేందర్, ఎంఈఓ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ హౌస్ ప్రారంభం

నవ తెలంగాణ మహబూబ్ నగర్

ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పోలీసు కవాతు మైదానంలో ఓపెన్ హౌస్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి. జానకి ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల సహకారం మరియు విశ్వాసం ద్వారానే పోలీసు శాఖ సమర్థంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు పోలీస్ శాఖను దగ్గర చేయడం, వారి సమస్యలను నేరుగా వినడం, పోలీసుల కృషిని ప్రజలకు చూపించడమే మా ఉద్దేశ్యమన్నారు.కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా పోలీసు శాఖలో వినియోగంలో ఉన్న ఆధునిక ఆయుధాలు, ఎక్స్‌ప్లోసివ్ డిటెక్టివ్ పరికరాలు, కమ్యూని కేషన్ డివైజ్‌లు, క్లూస్ టీం పరికరాలు, సైబర్ క్రైమ్ అవేర్నెస్ ప్రదర్శన, పోలీసు శునక దళం (డాగ్ స్క్వాడ్) ప్రదర్శన, ట్రాఫిక్ నియంత్రణ పద్ధతులు, నేర అన్వేషణలో ఉపయోగించే ఆధునిక పరికరాలు వంటి అంశాలు కార్యక్ర మంలో ప్రదర్శించబడ్డాయి.విద్యార్థులు పోలీస్ శాఖకు సంబంధించిన వివరణలను ఆసక్తిగా చూసి, అనేక ప్రశ్నలు అడిగి సమాచారం పొందారు. ఈ కార్యక్రమం అదనపుఎస్పీ రాములు, అదనపు ఎస్పీసురేష్ కుమార్, వెంకటేశ్వర్లు, రమణా రెడ్డి, సైబర్ క్రైమ్ సుదర్శన్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ గోపాల్, 1 టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, 2 టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్ అహ్మద్, ఉమెన్ ,శ్రీనివాసులు, కృష్ణయ్య నగేష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులకు ట్యాబులు ఇవ్వాలి

- సెలవు దినాలలో ఇందిరమ్మ ఇల్లు సర్వేలో మినాయింపు ఇవ్వాలి
- పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు సుదర్శన్ వెంకటేష్

నవతెలంగాణ మిడ్జిల్

ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికీ అందించడానికి పంచాయతీ కార్యదర్శులు అందరూ సిద్ధంగా ఉన్నారు కానీ ఇందిరమ్మ ఇల్లు సర్వేలో పంచాయతీ కార్యదర్శులతో పాటు ఇందిరమ్మ కమిటీలకు కూడా సర్వేలో పాల్గొనే విధంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు సుదర్శన్ వెంకటేష్ అన్నారు. సోమవారం పంచాయతీ కార్యదర్శుల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎంపీడీవో గీతాంజలి ఎంపీ ఓ జగదీష్ కుమార్ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రతి పనిని పూర్తి చేయడానికి పంచాయతీ కార్యదర్శులు అందరూ సిద్ధంగా ఉన్నామని లిఖితపూర్వక ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఇందిరమ్మ లబ్ధిదారులను పంచాయతీ కార్యదర్శులకు ఇందిరమ్మ కమిటీలు కూడా పాల్గొనే విధంగా కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం ప్రతి పనిని సర్వేను ఆన్లైన్లో చేయమని ఆదేశాలు జారీ చేయడంతో ప్రతి పంచాయతీకి నెట్టుతో కూడుకున్న ట్యాబును ఇవ్వాలని కోరారు. సర్వేను టార్గెట్ ఇచ్చి పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో టార్గెట్ తో పనిచేయడంతో తప్పులు దొరలే ప్రమాదముందన్నారు. రోజువారి టార్గెట్ ను వినాయించాలని చెప్పారు. సెలవు దినాలలో సర్వే చేయిస్తే ప్రత్యేక సెలవులతో పాటు పారితోషికం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సాయన్న, వెంకటేష్, రామస్వామి ,లాలు, ఆంజనేయులు, ఖలీల్, విజయలక్ష్మి రాజశ్రీ ,భాగ్యమ్మ, శైలజ, వేణమ్మ, విజయ, పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇండ్లకు ప్రతిబంధకాలు

- యాప్ ఓకే చేస్తేనే ఇల్లు మంజూరు
- ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగానే పరిశీలన
- నేటి నుంచి ఇందిరమ్మ లబ్ధిదారులు ఎంపిక

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక సోమవారం నుంచి ప్రారంభమైయ్యింది. ఇప్పటికే ఎంపీడీఓలు, ఇతర ప్రత్యేక అధికారులు పంచాయితీ కార్యదర్శులు, ఇతర సిబ్బందితో సమావేశం అయ్యి దిశానిర్దేశం చేశారు. ఎక్కడా ఏలాంటి పొరపాట్లు జరగకూడదని చెబుతన్నా... క్షేత్ర స్థాయిలో అధికార పార్టీ నాయకుల ప్రమేయంతో రాజకీయ రంగు పలుముకుంటుందని ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. లబ్ధిదారుల ఎంపిక సమయంలో గ్యాస్, కరెంటు బిల్లు, ఫించను కార్డు, ఆదారకార్డు తధితర వాటిని ప్రమాణికంగా చూసే అవకాశాలు ఉన్నాయి. మహిళలనే లబ్ధిదారులుగా ఎంపిక చేస్తారు.మహిలలు పెద్దవారు లేని సమయంలో రెండో అవకాశం చెప్పలేదు. దారిద్రరేఖకు దిగువన ఉన్నవారిని తెల్ల రేషన్ కార్డు ద్వారా గుర్తిస్తారు. మొదట పుట్టుకతో వికలాంగులైనా వారిని ఎంపిక చేస్తారు. వీరికి సదరన్ దృవీకరణ పత్రం గ్రామవాసి అయ్యి ఉండాలి. అప్పుడే పంచాయితీ సెక్రటరీ దగ్గర ఉన్న యాప్ ఓపెన్ అయ్యి అర్హులను తేల్చుతుంది.తన దగ్గర ఉన్న యాప్ ద్వారా పంచాయితీ సెక్రటరీ అర్హులను గుర్తించి పై అధికారులకు నివేదిక ఇస్తారు. మొదట పాత ఇల్లు గోడలు, ఆతర్వాత లోపల గదుల నిర్మాణం పై కప్పు వంటివి పోటోలు తీసి రికార్డు చేస్తారు. అన్ని నిబంధనలు పూర్తైనా తర్వాతనే యాప్ అర్హులను సెలక్ట్ చేస్తుందని అధికారులు





చెబుతున్నారు.

ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లకు లబ్ధిదారులను ఎంపిక చేస్తారని సమాచారం. 14 నియోజవకర్గాలకు మొత్తం 49 వేల ఇళ్లను మంజూరు చేస్తారని అధికారులు తెలిపారు. అయితే ఒక మహబూబ్‌నగర్ జిల్లాలోనే 63,441 ఇండ్లు అవసరం ఉంటుంది.నాగర్‌కర్నూల్ జిల్లాలో 50,232, గద్వాలలో 27,165, వనపర్తిలో 33,303 నారాయణపేట జిల్లాలో 40,581 ఇండ్లు అవసరం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే ఇండ్లు ఏమూలకు సరిపోయేలా లేవు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అదనంగా ఇండ్లను మాంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

సొంతింటి కోసం ఎదురు చూసినా ఫలితం లేదు

నేను అప్పు చేసి ఒక గదిని నిర్మించుకున్నాను. తెలంగాణ ప్రభుత్వం యాప్ పేరుతో మాకు ఇల్లు రాకుండా చేస్తున్నారు. ముఖ్యంగా వర్షాలకు తాలలేక పైన రేకులు వేసుకుంటే ఇప్పుడు యాప్ ఆ రేకులు ఉంటే ఇల్లు లేకుండా చేస్తుందంట.

రాములు, నిర్మాణ రంగ కూలి మహబూబ్‌నగర్

కాంగ్రెస్ అధికారం చెపట్టిన తర్వాత ప్రజాపాలనలో లబ్ధిదారులు అడిగిన వారికే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తారు. ఇంకా పేదలు మిగిలుంటే తర్వాత ఎంపిక చేస్తామని చేప్తున్నారు. నిరుపేదలయ్యి ఉండి గతంలో ఇంటి నిర్మాణం కోసం సహకారం తీసుకోకుంటేనే ఇప్పుడు ఎంపిక చేయబడతారు. ఇల్లు నిర్మాణంలో ఉన్నా... రేషన్ కార్డు లేని వారిని యాప్ తిరస్కరిస్తుందని తెలియడంతో లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నేటి నుంచి ఎంపిక చేయబడుతున్న ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేయాలని అర్హులయిన ప్రతి ఒకరికి లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని రాజకీయ పార్టీలు కోరుతున్నారు.

లబ్ధిదారుల ఎంపికలో సహకరించాలి

సోమవారం నుంచి ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక మొదలయ్యింది. నిజమైన లబ్ధిదారుల ఎంపిక విషయంలో నిజాలు చెప్పి అధికారులకు సహకరించాలి.నిజానిజాలు చెప్పి నిజమైన లబ్ధిదారుల ఎంపికకు సహకరించాలి.

లక్ష్మిదేవి, ఎంపీడీఓ, తిమ్మాజీపేట, నాగర్‌కర్నూల్ జిల్లా

అర్హులైనా ప్రతి ఒకరికీ సొంతిల్లు నిర్మించి ఇవ్వాలి

పుట్టా అంజనేయులు,సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, వనపర్తి

జిల్లాలో దారిద్రరేఖకు దిగువన అనేక మంది పేదలున్నారు. వారికి సొంతింటి కోసం ఏళ్ల తరబడి కలలు కుంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన యాప్ సాంకేతిక కారణాలతో పేదలు అర్హత కోల్పోయే అవకాశం ఉంది. ఇప్పటికైనా యాప్‌లో కొన్ని నిబంధనలను మార్చి అర్హులైనా ప్రతి ఒక్కరికి సొంతిల్లు నిర్మించి ఇవ్వాలి

ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు





నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏఐసీసీ అగ్రనాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బెక్కరి అనిత, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ తదితరులు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, నాయకులు చంద్ర కుమార్ గౌడ్, ఎన్ పి.వెంకటేష్, సీజే బెనహర్, సిరాజ్ ఖాద్రీ, సాయిబాబా, ఫయాజ్, మహ్మద్ అవేజ్, పీర్ సాధిక్, గంజి అంజనేయులు, బండి మల్లేష్, గులాం జహీర్ తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ : ఆల్ ఇండియా మాజీ కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలను బాలానగర్ మండల కేంద్రంలోని పెద్దయ్య పల్లి బస్టాండ్ కూడలి వద్ద జాతీయ రహదారి ప్రక్కన సోమవారం నిర్వహించారు .మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిడి గుట్ట శంకర్‌నాయక్ ,మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, కేఎస్ఆర్ వెంకటరెడ్డి, వెంకట్ నాయక్,. యాదయ్య గౌడ్, తిరుపతి నాయక్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు యాదయ్య, బద్రు నాయక్, తిరుమలగిరి, మోహన్‌నాయక్ ఉన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర సోమవారం సోనియా గాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్, మాజీ ఎంపిటిసి శ్రీనునాయక్, సీనియర్ నాయకులు పోలేపల్లి యాదయ్య , నరహరి, నర్సింహా, శివ కుమార్ కార్యకర్తలు పాల్గొన్నారు.

నవాబ్ పేట : నవ పేట మండల పరిధిలోని తీగలపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆశన్న నరేందర్ మహేష్ పాల్గొన్నారు

మిడ్జిల్ :తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కృషి చేసిన తల్లి సోనియా గాంధీ ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో 79 జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు మహమ్మద్ గౌస్, నరసింహులు, సాయిలు మల్లికార్జున రెడ్డి, వెంకటయ్య, జాంగిర్, జహీర్, ఆదాం రామ్ గౌడు, తదితరులు పాల్గొన్నారు.

చీరల పంపిణీ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా పేద మహిళలకు చీరల పంపిణీ చేశారు.కాంగ్రెస్ సీనియర్ నాయ కులు ఎంపీ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పులిజాల రవి కిరణ్ రియా జుద్దీన్ ఏసుదాస్ ,కొనగంటి వెంకటేష్, వడ్లరాకేష్, వడ్డే రాజు, మనోహర్, శేఖర్, అరుణ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

భూమి కేంద్ర బిందువుగా రైతుకు రుణాలు

- అన్ని రకాల అవసరాలకు తక్కువ మిత్తికి రుణం
- ఈనెల 21న వనపర్తిలో రుణమేళా
- అర్బన్ , రూరల్‌లో సొంతింటి ఆర్థిక రుణ సహాయం
- డీసీసీబీ చైర్మెన్‌గా మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి

సాగు భూమి కేంద్ర బిందువుగా రైతన్నకు నిత్య జీవితంలో ప్రతిదానికి రుణ సహాయం అందిస్తున్నాం. కర్షక మిత్ర మొదలుకొని అన్ని రకాల అవసరాలకు తక్కువ మిత్తికి రుణం ఇచ్చి సహకరిస్తున్నాం. ఈ నెల 21న వనపర్తిలో బారీ రుణమేలా ఏర్పాటు చేయబోతున్నాం.అందుకు సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా రాబోతున్నారు.అర్బన్,రూరల్ ప్రాంతాలలో సొంతింటి నిర్మాణం కోసం రుణసహాయం అందిస్తున్నామని డీసీసీబీ చైర్మెన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది, డీసీసీబీ చైర్మెన్‌గా బాధ్యతలు తీసుకొని 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా నవతెలంగాణతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు.


నవతెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నవతెలంగాణ : ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయ్యింది.మీరు డీసీసీబీ చైర్మెన్‌గా బాధ్యతలు తీసుకొని 100 రోజులు పూర్తయ్యింది. ఈసందర్భంగా మీరు బ్యాంకు అభివృద్ధికి చేసిన కృషి ఏమిటి ?

చైర్మెన్ : ముందుగా రాష్ట్రంలో ఏడాది పాలన దిగ్విజయంగా పూర్తి చేసుకున్న రేవంత్‌రెడ్డి, మంత్రి మండలికి ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు శుభాకాంక్షలు. సహకార బ్యాంకు ద్వారా అప్పులు తీసుకున్న రైతులకు రుణ విముక్తి చేసింది. డీసీసీబీ బ్యాంకు ద్వారా రూ. 238 కోట్లు రైతుల రుణమాఫి చేసింది. దీంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. అప్పుల నుంచి బయట పడ్డారు. ఈనెల 21న ఉద్యోగ మేళ, రుణమేళా, స్కిల్ డెవలప్‌మెంటు కోసం ఒక బృహత్తర కార్యక్రమం నిర్వహిస్తున్నాం. దీనికి ఎంపీ మల్లు రవి ప్రధాన భూమికు పోషించనున్నారు. ఈ కార్యక్రమలో డీసీసీబీ ద్వారా రూ. 150 కోట్ల రుణాలు రైతులకు ఇవ్వబోతున్నాం.

నవ తెలంగాణ : ఇంకా డీసీసీబీ ద్వారా ఎటువంటి రుణాలు అందిస్తున్నారు?

చైర్మెన్ : రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ప్రజాపాలనలో బాగంగా డీసీసీబీ ద్వారా ఇప్పటికే రూ. 308 కోట్ల రుణాలను అందజేశాం. దీర్ఘకాలిక స్వల్పకాలిక రుణాలు కలిపి రైతులకు ఆర్థిక రుణ సహాయం అందజేశాం. బ్యాంకు నుండి కర్షక మిత్ర కోసం రుణాలు రూ. 30 కోట్లను ఇవ్వడానికి లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇంటి నిర్మాణం కోసం అర్బన్‌లో అయితే ఒక ఇంటికి రూ. 25 లక్షలు, రూరల్‌లో అయితే రూ. 15 లక్షలు రుణాలిస్తున్నాం. వీటితో పాటు రైతు బిడ్డలకు ఉన్నత చదువులకు స్వదే శంలో అయితే రూ. 10 లక్షలు, విదేశాలలో అయితే..రూ.35 లక్షలు రుణ సహాయం అందిస్తున్నాం. ఇది నిరంతరం జరిగే ప్రక్రియగా కొనసాగుతుంది.



నవ : ఇంకా ఎటువంటి రుణాలు అందిస్తున్నారు. ?

చైర్మెన్ : వ్యవసాయంలో సహాయ పడటానికి హార్వేస్టర్, ట్రాక్టర్, కల్టివేటర్, రోటివేటర్, డ్రోన్స్ వంటి వాటికి అర్థిక సహాయం అందజేస్తాం. గొర్రెలు, పందులు, పాడి వంటి వాటికి కూడా సహాయం అందజేస్తాం. ప్రదానమంత్రి ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ పథకం కింద పై వాటికి రుణ సదుపాయం కల్పిస్తాం. ఎంఎస్ఎంఇ పథకం కింద మీడియం, స్మాల్ మీడియం ఎంటర్ ప్రైజెస్ కింద రూ. 10 లక్షలు రుణాలు ఇస్తున్నాం. నేష్నల్ లైవ్ స్టాక్ సంస్థ ద్వారా 50 శాతం సబ్సిడీ అందజేస్తున్నాం.

నవ : మన బ్యాంకు పరిధిలో ఎంత మంది సభ్యులు ఉన్నారు. ఆర్థిక లావాదేవీల గణాంకాలు చెప్పండి

చైర్మెన్ : మా బ్యాంకు పరిధిలో 50 వేల మంది రుణగ్రస్తులున్నారు. 1.50 లక్షల మంది సభ్యులున్నారు. 78 పిఎసీఎస్ సంఘాలు పనిచేస్తున్నాయి. 22 బంకులు విస్తరించి ఉంది. 14 అసెంబ్లీ,లు, 20 కొత్త బ్రాంచీలు మొదలు కాను న్నాయి. రూ.1530 కోట్ల లావాదేవీలు నడు స్తున్నాయి. మూడు నెలల్లో 300కోట్లకు పెంచాం. 2000 కోట్లకు పేంచాలని యో చిస్తున్నాం. ఆర్‌బీఐ నామ్స్ ప్రకారం మన బ్యాంకు సీ నుండి బీ క్యాట గిరిలోకి వచ్చింది. దృవీవకరణ పత్రం కూడా అంద జేశారు. ఇటీవలనే నేట్‌బ్యాంక్, గూగుల్, ఫోన్‌పే వంటి ఆధునిక బ్యాంకు లావా దేవీలపై దృష్టి సారించాం.రూ. 400 కోట్లు డిపాజిట్లు, 100 కోట్లు షెర్‌మార్కెట్ లావాదేవీ లున్నాయి. రూ. 706 కోట్లు నాబార్డ్ నుండి మనం రుణం తీసుకున్నాం.

నవ : అధిక వడ్డీ వేస్తారనే ప్రచారం ఉంది కదా.

చైర్మెన్ : మాది రైతు అభివృద్ధి లక్ష్యంగా పనిచేసే బ్యాంకు. మేము 7 శాతం మిత్తి వేస్తే.. అందులో 3 శాతం మాఫి అవుతుంది. నాలుగు శాతం మాత్రమే రైతులు చెల్లించాల్సింది. అయితే 25 పైసలకు మించి రైతులకు వడ్డీ పడదు. ఇది రైతులు గమనించాలి.

నవ : మీ బ్యాంకు ఇతర రంగాలలోకి ప్రవేశిస్తుందని తెలిసింది కదా ?

చైర్మెన్ : నిజమే... పెట్రోల్ బంకులు ఇప్పటికే దరూర్‌లో నడుస్తోంది. ఐజలో సూపర్ మార్కెట్ నడుస్తోంది. తిమ్మాజీపేటలో కొన్ని రోజులు సూపర్ మార్కెట్ నడిచింది. నిర్వహణ లోపం వల్ల అక్కడ ఫేయిల్ అయ్యింది. ఇంకా కొన్ని సోసైటీలు అడుగుతున్నాయి.

నవ : మీరు రైతులకు ఇచ్చే సలహాలు సూచనలు ఏమిటి ?

చైర్మెన్ : మన బ్యాంకు రైతుల మేలు కోరేది. ఒకరు రుణం తీసుకుంటే వెంటనే చెల్లించాలి. ఆతర్వాత వేరే ఒకరు ఉపయోగించుకుంటారు. ఇలా జరిగితే అందరికి మేలుగా ఉంటుంది. రుణగ్రహీతలు లావాదేవీలలో బ్యాంకువిధానాలను పాటించాలి.

ప్రజల ఆకాంక్ష మేరకు రాష్ట్రంలో ప్రజాపాలన

- ఓర్వలేకనే బిఆర్ఎస్, బిజేపీల విమర్శలు
- టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి



నవ తెలంగాణ మహబూబ్‌నగర్

ప్రజల ఆకాంక్ష మేరకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతున్నదని టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు నమ్మకంతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని, ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నాం. ఏడాది పాలనపై ప్రజలు సంబరాలు చేసుకుంటుంటే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు విషాన్ని చిమ్ముతున్నాయని ఆరోపించారు. ఓర్వలేకనే ఈ పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ ఏడాది సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం 160 సంక్షేమ పథకాలతో ప్రజలకు అందుబాటులో ఉందన్నారు. ప్రభుత్వం వచ్చిన 10 నెలల్లో 53,132 ఉద్యోగాలు భర్తీ చేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపినట్లు తెలిపారు. జిల్లాకు ఒక ఏడాదిలోనే అభివృద్ధి కోసం రూ.15వేల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం 30 శాతం కూడా పనులు చేయని పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును పూర్తి చేయడం కోసం సీఎం రేవంత్ రెడ్డి నిధులు కేటాయించడంతోపాటు సమీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశచరిత్రలో ఏకకాలంలో రూ.2లక్షల రైతు రుణమాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం చేసినట్లు తెలిపారు. సాంకేతికపరమైన కారణాల వల్ల మిగిలిపోయిన వారికి ఇటీవలే రైతు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు.జిల్లాలో దేవరకద్ర, జడ్చర్ల నియోజకవర్గాలకు కూడా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల మంజూరైనట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం ప్రజల సంక్షేమానికి పనిచేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో డీసీసీ మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, మాజీ కౌన్సిలర్ బాలస్వామి. నాయకుడు లక్ష్మణ్ పాల్గొన్నారు.

3నెలలు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్‌కి వినతి

నవ తెలంగాణ మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు చెల్లించాల్సిన 3 నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే అందించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్, ఆసుపత్రి బ్రాంచ్ అధ్యక్షులు గోపాల్ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అటెండర్ టెక్నీషియన్స్ ప్లంబర్ డ్రైవర్ దోబి ఎలక్ట్రీషన్ మ్యానిఫర్డ్ టైలర్ తదితర విభాగాల కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు మూడు నెలల వేతన బకాయిలను అందించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా మాదిరిగా ఒకటో తేదీనే వేతనాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ నిర్వాహన చూసే ఏజెన్సీ కాంట్రాక్టర్లు కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు సక్రమంగా వేతనాలు అందించకుండా నెలల తరబడి పెండింగ్లో ఉంచుతూ ఒప్పంద ఉద్యోగులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఏఐటీయూసీ సంఘం బ్రాంచ్ నేతలు, ఒప్పంద ఉద్యోగులు బుచ్చన్న పాండు, శ్రీను, బాలకృష్ణ, మురళి, నరసింహా, జ్యోతి, ప్రత్యుష, రత్నమ్మ, భాగ్యలక్ష్మి, యాదయ్య రంగన్న తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణి ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

• అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ- వనపర్తి రూరల్

ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ జీ.వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన జెడ్పీ సీఈవో యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యంలతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణికి మొత్తం 41 ఫిర్యాదులు వచ్చాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ- పెబ్బేరు



పెబ్బేరు మండలంలో నూతనంగా ఏర్పడ్డ రామమ్మపేట గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే తూ డి మేఘారెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ. 20 లక్షలతో గ్రామ పంచాయతీ భవన నిర్మిస్తున్నట్లు తెలిపారు. గ్రామానికి బీటీ రోడ్డు త్వరలోనే మాంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గ్రామప్రజలు పాల్గొన్నారు.

మహిళలపై హింసకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

• ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సాయిలీల



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సాయిలీల

నవతెలంగాణ- వీపనగండ్ల

మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా ఉద్యమించాలని భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా అధ్యక్షురాలు గద్వాల సాయిలీల అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఐద్వా గ్రామ కార్యదర్శి మంజుల అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిలీల మాట్లాడుతూ ప్రతిరోజూ దేశంలో ఏదో ఒకచోట మహిళలపై హింస, దాడులు, అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. పాలకులు మారిన మహిళలపై జరిగే దాడులను అరికట్టలేకపోతున్నారని అన్నారు. హింసకు మూలమైన మద్యం, డ్రగ్స్, ఇతర మత్తు పానీయాలను, పబ్బులను నియంత్రించడంలో పాలక ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదన్నారు. మహిళా ఆరోగ్యం, విద్యకు కేంద్ర , రాష్ట్ర బడ్జెట్లో 25 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ అరుణ, కేజీబీవీ ఉపాధ్యాయులు పారిజాతం, మమత గ్రామ కమిటీ సభ్యులు శివలీల, లక్ష్మి , విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు వెంటనే పట్టాలివ్వాలి

• సీపీఎం మండల కార్యదర్శి జీఎస్.గోపి



లబ్ధిదారులతో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

నవతెలంగాణ- ఆత్మకూరు

అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని దుంపైకుంట గుడిసె వాసులకు పట్టాలివాలని సీపీఎం మండల కార్యదర్శి జీఎస్.గోపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో ప్లాట్ల ప్రదేశాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1997లో అమరచింతలో సర్వే నెంబర్ 586, 587లో పేద ప్రజలకు ప్రభుత్వం ఇండ్ల స్థలాల పట్టా లు ఇచ్చిందన్నారు. కానీ ఇప్పటివరకు హద్దులు చూపలేదన్నారు. సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో 2022లో లబ్ధిదారులు గుడిసెలు వేసుకుని కొన్ని రోజులపాటు అక్కడే నివాసం ఉంటున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే వారికి ఇండ్ల స్థలాల హద్దులు చూపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు బీ.వెంకటేష్, ఆర్యన్ రమేష్, ఎస్.అజయ్, అనంతమ్మ, శ్యాం సుందర్, బుచ్చన్న , రవి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయమంటే అరెస్టులా



పోలీసులు అరెస్టు చేసిన మాజీ సర్పంచులు

నవతెలంగాణ -మదనాపురం

పెండింగ్ బిల్లులు చెల్లించమని విన్నవించుకుంటే ప్రభుత్వం అరెస్టులు చేయించడం హాస్యాస్పదంగా ఉందని మాజీ సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు రామన్‌పాడ్ కురుమూర్తి అన్నారు. సోమవారం మదనాపురం మండలం ఆయా గ్రామాల మాజీ సర్పంచులు పెండింగ్ బిల్లుల సాధన కోసమై రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడికి తరలి వెళ్లకుండా పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్‌కి తరలించారు. ఈ సందర్భంగా అరెస్టయిన మాజీ సర్పంచులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో స్వంతంగా డబ్బులు వెచ్చిస్తే ప్రభుత్వం పెండింగ్ బిల్లులను చెల్లించకుండా జాప్యం చేయడం తగదన్నారు. తమకు సహకరిస్తే అసెంబ్లీ ముట్టడి ఎందుకు చేస్తామన్నారు. తక్షణమే స్పందించి పెండింగ్ బిల్లులను చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ సర్పంచులు కోట్ల తిరుపతయ్య, టికే కృష్ణ, ఈట రమేష్, జమ్ములు తదితరులు ఉన్నారు.

స్వయం సహాయక సంఘాలకు చెక్కుల పంపిణీ



నవతెలంగాణ- ఆత్మకూరు

'ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా సోమవారం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కార్మికులకు వైద్య పరీక్షలు చేయించడంతో పాటు ఎస్‌హెచ్‌జి సంఘాలకు రూ.1,05,50,000 విలువ గల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ , వైస్ చైర్మన్ వై. విజయ భాస్కర్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ శశిధర్ , మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు, వైద్య సిబంది, ఆఫీస్ స్టాఫ్, ఆర్పీలు, శానిటేషన్ , వాటర్ సప్లై సిబ్బంది పాల్గొన్నారు.

పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-వనపర్తి

పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డిసిపి పి.మధుకర్ స్వామి ఆధ్వర్యంలో స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ద్వారా నిర్వహించనున్న సాయుధ బలగాలు, కానిస్టేబుళ్ల తదితర ఉద్యోగాల భర్తీకి అవసరమైన శిక్షణ ఉచితంగా ఇవ్వనున్నట్లు పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ రాష్ట్రఆర్డినేటర్ గద్దె భాస్కర్, రాంకీ ఫౌండేషన్ ప్రెసిడెంట్ ఎమ్వీరామిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22వ తేదీ న అర్హత పరీక్ష ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 9542433427 నెంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

గుడిసెల్లో ఉన్నవారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

• వ్య.కా.స.జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు



ఎంపీడీవోకు వినతి పత్రమిస్తున్న మేకల ఆంజనేయులు

నవతెలంగాణ - వీపనగండ్ల

గుడిసెలు ఉన్న పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండలంలోని గ్రామాల్లో గుడిసెలు, రేకుల షెడ్లు, మట్టి మిద్దెలో నివసిస్తున్న వారు ఎంతమంది ఉన్నారని సర్వే నిర్వహించారు. అనంతరం పలుడిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో శ్రీనివాసరావుకు అందజేశారు. ఈ సందర్భంగా మేకల ఆంజనేయులు మాట్లాడుతూ తాతల తరాల నుంచి ఇప్పటికి పూరి గుడిసెల్లోనే జీవనం గడుపుతున్న వారు ప్రతి గ్రామంలో 60 మందికిపైగానే ఉన్నారన్నారు. వర్షాకాలంలో భారీ వర్షాలకు మట్టిమిద్దె ఇండ్లు కూలిపోయాయన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని లేకుంటే అధికారులను అడ్డుకుంటామని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకంలో ఆర్థిక సంవత్సరం పనిచేసిన వ్యవసాయ కూలీలకు నేటికీ 60 శాతం డబ్బులు రాలేదని వాచర్లుగా పనిచేస్తున్న కూలీల కూడా మూడు నెలల నుంచి కూలి డబ్బులు రాలేదన్నారు. పెండింగ్లో ఉన్న కూలీ డబ్బులు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో జనాభాకనుగుణంగా పారిశుధ్య కార్మికులను పెంచాలని, ఖాళీగా ఉన్న గ్రామపంచాయతీలో పారిశుధ్య కార్మికులను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు శంకర్, కూలీలు తిరుపాలు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ దీక్ష వల్లే తెలంగాణ రాష్ట్రానికి నిజమైన విజయ దివాస్

• మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ- వనపర్తి రూరల్

కేసీఆర్ సుదీర్ఘ పోరాటం, 11 రోజులపాటు ఆమరణ దీక్ష వల్ల తెలంగాణ రాష్ట్ర ప్రకటన డిసెంబర్ 9న వెలువడిందని ఈరోజును విజయ దివాస్‌గా జరుపుకొంటున్నామని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం దీక్ష దివాస్ రోజు సందర్భంగా గోపాల్పేట మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి పూలమాలలు సమర్పించి ఘనంగా తెలంగాణ తల్లికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమంలో అమరుడైన శ్రీకాంతాచారి, అమరవీరులు పోలీస్ కిష్టయ్య ,యాదయ్య, సువర్ణ, తదితరులకు ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ 14 ఏళ్లసుదీర్ఘ పోరాటంతో రాష్ట్రాన్ని సాధించి అధికారం చేపట్టి తెలంగాణను బంగారు తెలంగాణ దిశగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం చేపట్టి అభివృద్ధిలో అగ్రభాగాన నిలబెట్టారని ఆయన అన్నారు. రెండు తరాల పోరాటం తర్వాత మూడవ తరం కేసీఆర్ నాయకత్వంలో సాధించుకున్న తెలంగాణ చేజారి నేటికీ సంవత్సరం అయిందని, నేటి పాలకులు 100 రోజుల్లో చేస్తామన్న హామీలు సంవత్సరం అయినా నెరవేరక ప్రజలు నానా గోసపడుతున్నారని ఆయన అన్నారు. తెలంగాణ లక్ష్యాలు నెరవేర్చుకొనుటకు మరో ఉద్యమం చేయాల్సిన ఆవశ్యకత మళ్లీ ఏర్పడిందని తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండి కెసిఆర్‌కు అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఆయన గోపాల్పేట మండల కేంద్రంలో నూతనంగా ఆవిష్కరించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. జ్యోతిరావు పూలే. జగ్జీవన్ రావులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి, గోపాల్పేట పట్టణ, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పెబ్బేరులో తెలంగాణ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

పెబ్బేరు : తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన రోజును పురస్కరించుకొని సోమవారం పెబ్బేరు పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ శ్రేణులు పాలాభిషేకం చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి, వైస్ చైర్మన్ కర్ర స్వామి, మండల పట్టణ అధ్యక్షులు వనం రాములు, దిలీప్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు ఎల్లారెడ్డి, గోపి బాబు, సుమతీ ఎల్లయ్య, పార్వతీ మహేందర్ గౌడ్, పద్మా వేణు నాయకులు వడ్డే రమేష్, విశ్వరూపం, బసవరాజ్, మూర్తి వెంకటన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన ఎస్సైని అభినందించిన ఎస్పీ



నవతెలంగాణ -వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో క్లూస్ టీం ఏఎస్సై గా పనిచేస్తున్న కే.రవిసాగర్ పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఎస్పీ ఆయనకు రెండు స్టార్లను అలంకరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదోన్నతి ద్వారా బాధ్యత మరింత పెరుగుతుందని ప్రజలకు సమర్థవంతంగా సేవలు అందించడం ద్వారా పోలీసు శాఖ గౌరవం పెరిగేలా పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు, డిసిఆర్ డీఎస్పీ ఉమామహేశ్వరరావు ,వనపర్తి సిఐ కృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నరేష్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ రవిపాల్ ,తదితరులు ఉన్నారు

సమగ్ర శిక్ష ఉద్యోగుల రిలే నిరాహార దీక్ష

• సిఫీభావం తెలిపిన ఎంఈవోలు

నవతెలంగాణ -వనపర్తి రూరల్

సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు ఘనపురం ఎంఈ ఓ జయశంకర్, వీపనగండ్ల నరసింహ, పెద్దమందడి ఎంఈఓ పానం విష్ణు సాగర్ వనపర్తి పీఆర్టీయు జిల్లా అధ్యక్షులు బౌద్ధారెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. భావితరాలకు బంగారు బాటలు వేసే విద్యా శాఖలో పనిచేస్తున్నటువంటి వీరికి వారి యొక్క న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని వారన్నారు. 19,600 మంది ఉద్యోగులు పని చేస్తున్నారని వీరి జీవితానికి ఉద్యోగ భద్రత కరువైందని. వారికి ఉద్యోగ భద్రత కల్పించి పెర్మనెంట్ చేసి ప్రభుత్వ పరంగా వచ్చేటటువంటి అన్ని బెనిఫిట్స్ అందేలా చేయాలని కోరారు.

ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

నవతెలంగాణ -ఆత్మకూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన కార్యక్రమం అత్మకూ రు మున్సిపాలిటీలో సోమవారం మున్సిపల్ అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలోని రెండు వార్డులో ఇండ్లు లేని వారిని, ఇంటి స్థలం ఉన్న వారిని గుర్తించి నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శశిధర్, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, మండల పంచాయతీ అధికారి శ్రీరామ్ రెడ్డి, మండల విద్యాధికారి బాలరాజు పాల్గొన్నారు.

17న ఎమ్మెస్ఎఫ్ ఉమ్మడి జిల్లా మహా సభలు

నవతెలంగాణ- వీపనగండ్ల

డిసెంబర్ 17 మహబూబ్నగర్ లో నిర్వహించే ఉమ్మడి జిల్లా ఎంఎస్ఎఫ్ మహా సభలను విజయవంతం చేయాలని ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మొలకల పల్లి పరశురాముడు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎమ్మెస్ ఎఫ్ మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్‌లో నిర్వహించే ఉమ్మడి జిల్లా ఎమ్మెస్ మహాసభలకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్ర మంలో ఎమ్మెస్ఎఫ్ మండల అధ్యక్షులు కృష్ణ, నాయకులు రవి వర్మ, విజయ్, తిలక్, శ్రీరామ్ ,భవానీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ ఇచ్చిన తెలంగాణ తల్లి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డాక్టర్ గోదల బీరయ్య యాదవ్, మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య యాదవ్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అంతకుముందు సోనియాగాంధీ చిత్రపటానికి పాలభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి, బస్వరాజ్ గౌడ్, గ్రామ అధ్యక్షులు నక్క విష్ణు తదితరులు పాల్గొన్నారు

మదనపురంలో..

మదనపురం:మండల కేంద్రంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే కృష్ణ, ప్రధాన కార్యదర్శి, నాయకులు వెంకట్ నారాయణ, రవీందర్ రెడ్డి, నాగన్న యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 16 ఫిర్యాదులు

• ఎస్పీ రావుల గిరిధర్



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ గిరిధర్

నవతెలంగాణ -వనపర్తి రూరల్

జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి16 ఫిర్యాదులు అందాయని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. ఫిర్యాదుదారులతో ఆయన స్వయంగా వారి ఫిర్యాదులను స్వీకరించారు. తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల ఎస్సై , సీఐలతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు ఈ ప్రజావాణి ద్వారా ఎలాంటి పైరవీలకు చోటు లేకుండా ఎవరి ప్రమేయం లేకుండా నేరుగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలన్నారు. పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా పనిచేస్తుందని ఆయన తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో 8 భూ సంబంధ ఫిర్యాదులు, నాలుగు పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు, నాలుగు భార్యాభర్తలకు సంబంధించిన ఫిర్యాదులు అందాయని ఆయన తెలిపారు.

సబ్ సెంటర్ భవన నిర్మాణానికి భూమి పూజ



భూమి పూజ చేస్తున్న వైద్యాధికారులు

నవతెలంగాణ -వీపనగండ్ల

మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ భవన నిర్మాణానికి జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ వంశీకృష్ణ, మండల వైద్యాధికారి రాజశేఖర్ సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ పర్యాటక అధికారి నరసింహ మాట్లాడుతూ భవన నిర్మాణానికి మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో 15వ ఆర్థిక సంఘం రూ.20 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ మస్తాన్, విజయ్, అనిల్ , కాంట్రాక్టర్ ప్రకాష్, ఏఎన్ఎం సునీత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఇందిరాపార్క్ వద్ద ధర్నా

నవతెలంగాణ- వీపనగండ్ల

కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం హైదరాబాదులో ఇందిరాపార్కు దగ్గర ఎస్ పి ఆర్‌డి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎస్‌పిఆర్‌డి జిల్లా అధ్యక్షుడు ప్రభుస్వామి సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు దివ్యాంగులకు రూ.6వేల పెన్షన్ పెంచి అమలు చేస్తామని చెప్పి ఏడాది అయినా అమలు చేయలేదన్నారు. దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ధర్నాకు జిల్లాలోని దివ్యాంగులు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

నేటి నుంచి సీఎం కప్ మండల స్థాయి క్రీడలు

నవతెలంగాణ- మదనాపురం

మదనాపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణలో మంగళవారం నుంచి 12వ తేదీ వరకు సీఎం కప్ మండల స్థాయి ఆటల పోటీలను నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ అబ్రహాం లింకన్ తెలిపారు. సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఆటల పోటీలను అధికారుల అధ్వర్యంలో చేపడుతున్నట్లు వెల్లడించారు. మండలంలోని ఆయా గ్రామాల విద్యార్థులు, మండల ప్రజా ప్రతినిదులు పాఠశాలల ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
మంగళవారం | డిసెంబర్ 10, 2024 | www.navatelangana.com

నేటి నుంచి సీఎం కప్ క్రీడా పోటీలు

నవతెలంగాణ- బిజినేపల్లి

మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, హై స్కూల్ విద్యార్థులకు మంగళవారం నుంచి 12వ తారీకు వరకు మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు మండల అభివృద్ధి అధికారి జీ.కథలప్ప సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న ఈ పోటీల్లో మండలంలోని ప్రతి పాఠశాల నుంచి అధిక మొత్తంలో విద్యార్థులు పాల్గొనే విధంగా ఆయా పాఠశాల పీటీలు ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఈ పోటీల ప్రారంభోత్సవానికి తాసీల్దార్ జనంపల్లి శ్రీరాములు, మండల విద్యాధికారి రఘునందన్ శర్మ పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలను పీడీ నిరంజన్ యాదవ్, వివిధ గ్రామాల్లో పీఈటీలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె నోటీసు అందజేత

నవతెలంగాణ -అచ్చంపేట



సమగ్ర శిక్ష ఉద్యోగుల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం అచ్చంపేట మండల విద్యాధికారి జీవన్ కుమార్‌కు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా సీఆర్పీ పద్మ మాటాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు గత సంవత్సరం సమ్మె చేసిన సమయంలో పీసీసీ అధ్యక్షుడి హోదాలో ఉన్న ప్రస్తుత ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి మాట్లా డుతూ మీ సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. సమస్యలను పరిష్కరించి ముఖ్యమంత్రి హామీని నిలబెట్టుకోవాలన్నారు. సమగ్ర శిక్ష రాష్ట్ర కమిటీ జేఏసీ పిలుపుమేరకు రేపటి నుంచి రాష్ట్ర స్థాయిలో సమగ్ర శిక్ష ఉద్యోగులందరూ సమ్మెలో పాల్గొనాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్ పిలు తిరుపతయ్య , స్వాతి , డేటా ఎంట్రీ ఆపరేటర్ పూజిత , కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఎం మహాసభల పోస్టర్ విడుదల



మహాసభల పోస్టర్లు విడుదల చేస్తున్న సీపీఎం నాయకులు

నవతెలంగాణ -కొల్లాపూర్ రూరల్

సీపీఎం పార్టీ జిల్లా మూడవ మహాసభలను జయప్రదం సీపీఎం రామాపురం శాఖ కార్యదర్శి బత్తిని రాజు పిలుపు నిచ్చారు. సోమవారం కొల్లాపూర్ మండలం రామాపురం గ్రామంలో సీపీఎం పార్టీ జిల్లా మూడో మహాసభల పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా బత్తిని రాజు మాటా డుతూ సీపీఎం పార్టీ జిల్లా మూడవ మహాసభలు అచ్చంపేట పట్ట ణంలో డిసెంబర్ 14,15 తేదీల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. మహాసభల సందర్భంగా నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు వేలాది మంది తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. మహా సభలో ఈ జిల్లాలో రైతంగం, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన చర్చించి భవిష్యత్తులో పోరాటాల రూపకల్పన చేయ నున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ సభకు వేలాది మంది ప్రజలు తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నరసింహ ,వెంకటస్వామి, శ్రీకాంత్ ,విష్ణు ,మధు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించండి



నిరసన దీక్ష చేపట్టిన సమగ్ర శిక్ష ఉద్యోగులు

నవతెలంగాణ - తెలకపల్లి

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు సోమవారం మూడవరోజు సామూహికంగా సెలవు పెట్టి నిరసన దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, ఎల్లగౌడ్, శ్యాంసుందర్, రేణయ్య, కాశీనాథ్ బాలనరసింహ,బాల చంద్రయ్య శ్రీను, బాలమని తదితరులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్టులో గాంధీ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

నాగర్‌కర్నూల్ జిల్లా బయో సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో కొల్లాపూర్ మండలంలో నిర్వహించిన మండల స్థాయి టాలెంట్ టెస్టులో జిల్లా పరిషత్ గాంధీ మెమోరియల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. ఇంగ్లీష్ మీడియం విభాగంలో వెంకటేష్ ప్రథమస్థానం, రాఖీబ్ ద్వితీయ స్థానంలో నిలిచారు. కొల్లాపూర్ మండల స్థాయిలో ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించినందుకు హెచ్ఎం బంగారు శోభారాణి బయోసైన్స్ ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ అర్జున్ గౌడ్ ఉపాధ్యాయులు కృష్ణ, నరేందర్ రెడ్డి, నారాయణ, బాలయ్య, విజయలక్ష్మి, అనిత రామ్మూర్తి, ఆబిద్ అలీ తదితరులు అభి నందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ జిల్లా స్థాయిలో జరిగే టాలెంట్ టెస్టులో ప్రథమ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు.

పాలెం విద్యార్థి ప్రతిభ..

నవతెలంగాణ- బిజినేపల్లి

మండలంలోని జరిగిన సైన్స్ పోటీలలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల బిజినాపల్లి లో జరిగిన మండల స్థాయి సైన్స్ పోటీలో పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థి విగ్నేశ్వర్ ఇంగ్లీష్ మీడియం లో మొదటి బహుమతి సాధించాడు. విజేతలకు ఎంఈఓ రఘునందన్ శర్మ బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు పూర్ణచంద్రకళ, ఫోరం సభ్యులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి కరాటే పోటీలో..



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

నవతెలంగాణ- కల్వకుర్తి

జాతీయస్థాయి కరాటే పోటీల్లో పట్టణంలోని మిలీనియం పాఠశాల విద్యార్థులు సత్తాచాటారు. హైదరాబాదులోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఇటీవల జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో పాఠశాలకు చెందిన శివగణేష్, హరిచరణ్ స్పైరింగ్ విభాగంలో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ రేణుధర్ తెలిపారు. కరాటే పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులను ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని పతకాలు సాధించాలని సూచించారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో వ్యక్తికి రూ.2వేల జరిమానా

నవతెలంగాణ -పెంట్లవెల్లి

డ్రంకెన్ డ్రైవ్ కేసులో వ్యక్తికి రూ. 2వేల జరిమానా విధించారు.ఎస్సై రామన్ గౌడ్ వివరాల ప్రకారం జటప్రోల్ గ్రామానికి చెందిన మురళి మద్యం సేవించి వాహనం నడుపుతూ పోలీసులకు పట్టు పడగా సోమవారం కొల్లాపూర్ కోర్టులో హాజరు పరచగా జిడ్జి రూ.2వేల జరిమానా మరియు ఒక రోజు కమ్యూనిటీ సర్వీస్ కింద పని చేయాలని శిక్ష విధించారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

- **సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కే.గీత**

నవతెలంగాణ- కందనూలు

అచ్చంపేట పట్టణంలో ఈ నెల 14, 15 తేదీల్లో నిర్వహించనున్న సీపీఎం జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కే.గీత పిలుపు నిచ్చారు. జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ రెక్కాడితే గానే డొక్కాడని కష్టజీవులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో, రాష్ట్రంలో కార్మికులు, కష్టజీవులు ఎదుర్కొంటున్న సమస్యలను మహాసభల్లో చర్చించి భవిష్యత్తులో బలమైన పోరాటాలు నిర్వహించేందు కోసం ప్రణాళికలు రూపకల్పన చేసుకుంటామని ఆమె తెలిపారు. మహాసభలకు ముఖ్య అతిథిగా సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బి.వి. రాఘవులు, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న , సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ హాజరవుతున్నారని ఆమె తెలిపింది. గత మూడేళ్ల కాలంలో ఈ జిల్లాల్లో చేసిన ఉద్యమాలు పోరాటాలు సమీక్ష చేసుకుని భవిష్యత్ మూడేళ్ల కాలం చేయాల్సిన కర్తవ్యాలను రూపొందించి కార్యచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈ మహాసభలకు జిల్లా నలుమూలల నుండి 400 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని, వేలాది మందితో భారీ ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పొదిల రామయ్య, మండల కమిటీ సభ్యులు సురేష్ , శేఖర్, తిరుపతయ్య ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కే.గీత

సీనియర్ మేట్లకు మస్టర్ కెటాయించాలి

- **జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపేట భాస్కర్**

నవతెలంగాణ- తెలకపల్లి

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఎన్నో సంవత్సరాల నుండి సీనియర్ మేట్లుగా కొనసాగుతున్న వారికి మేటు మాస్టర్ కేటాయించాలని సీనియర్ మేట్ల సంఘం జిల్లా కార్యదర్శి నందిపేట భాస్కర్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ జిల్లాలోని నూతన గ్రామపంచాయతీలో ఏర్పడినప్పటి నుంచి అనేక సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకంలో కూలీలకు మస్టర్ డిమాండ్ పెట్టి పని చేయిస్తున్నారన్నారు.

కూలీలు పని ముగించుకొని ఇంటికి వచ్చేవరకు వారితో పాటు ఉండి అనునిత్యం విధులు నిర్వహిస్తూ కూలీల మాదిరిగానే కూలి డబ్బుతో జీవనం కొనసాగిస్తున్న సీనియర్ మేట్లకు సంవత్సరంలో వందరోజుల పని దినాలు ముగిసిన తర్వాత అదేవిధంగా పనిలో కొనసాగిస్తూ ఎలాంటి వేతనం లేకుండా విధులు నిర్వర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అధికారులు కనీసం సీనియర్ మేట్లకు మేటు మస్టర్ కేటాయించాలని కోరారు. దీనితోపాటు ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. లేనిచో ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మెట్ల సంఘం మండల అధ్యక్షుడు చిన్న రాయుడు, ఉపాధ్యక్షులు పి.బాలస్వామి, మండల నాయకులు పరుశ రాములు తదితరులు పాల్గొన్నారు.

నాయినోనిపల్లి మైసమ్మను దర్శించుకున్న మాజీ ఎంపీపీ



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని నాయనోనిపల్లి శివారులో మైసమ్మ దేవతను నాయినోనిపల్లి మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్‌బి. శ్రీనివాస్ యాదవ్ ఆహ్వానం మేరకు మండలం మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్ దర్శించుకున్నాడు. ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దండు నరసింహ,కోడేరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నక్క వేణుగోపాల్ యాదవ్,మేకల చంద్రయ్య,పెద్దకొత్తపల్లి మాజీ సింగిల్ విండో చైర్మన్ డి బాలస్వామి, పెద్దకొత్తపల్లి మండలం మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు లోకినేని లక్ష్మణరావు, గోపాల్ రావు, మాజీ ఎంపీపీ వరదరాజుల వెంకటేశ్వరరావు,గంటరావుపల్లి మాజీ సర్పంచ్ పగడాల చిన్నయ్య, పెద్దకొత్తపల్లి సింగిల్ విండ్ వైస్ చైర్మన్ మెరుగు రాజు, మాజీ ఎంపిటిసిల ఏకావలి ఆంజనేయులు,ధర్మేందర్,సింగల్ విండో డైరెక్టర్ లు దండు చంద్రయ్య,విష్ణువర్ధన్ రెడ్డి,నక్కలపల్లి గ్రామం మాజీ ఉపసర్పంచ్ మేకల మల్లేష్,గుమ్మకొండ రమేష్, చిన్నపరావుపల్లి వెంకటస్వామి,శంకర్, మర్రికల్ ఉప సర్పంచ్ బొల్లె జగన్,కొల్లే ఈశ్వర్, కాంట్రాక్టర్ రాకేష్,మైసమ్మ పూజారి బి.బంగారయ్య, ఇరగదిండ్ల మల్లేష్, దర్శించుకుని నాయనోని పల్లి మైసమ్మ దేవతకు మొక్కులు చెల్లించుకున్నారు.

హామీలు అమలు చేసి సంబురాలు చేసుకోండి

- **మున్సిపల్ మాజీ చైర్మన్ నరసింహ గౌడ్**

నవతెలంగాణ -అచ్చంపేట

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి సంబురాలు చేసుకోవాలని అచ్చంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ నరసింహ గౌడ్ అన్నారు. సోమవారం అచ్చంపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాటాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి ఏడాది పాలన పూర్తి పేరుతో సంబురాలు చేసుకుని పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో దొంగ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. మహిళలకు ఆర్థిక భరోసా పేరుతో ఇస్తామన్న నెలకు రూ.2500, పేదింటి ఆడబిడ్డల వివాహానికి కళ్యాణ లక్ష్మితో పాటు ఇస్తామన్న తులం బంగారం, వృద్ధులు వితంతువులకు, వికలాంగులకు పెంచుతామన్న పెన్షన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు బాగుపడితేనే దేశం బాగుపడుతుందని భావించి సకాలంలో రైతు బీమా, రైతుబంధు ఇచ్చి రైతులను ఆదుకున్నారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతో చరిత్ర కలిగిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని సోనియాగాంధీ రూపంలోకి మార్చి విగ్రహ ఆవిష్కరణ చేసి రేవంత్ రెడ్డి చరిత్ర హీనులుగా మిగిలారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అమినోదిన్, శంకర్ మాదిగ, కౌన్సిలర్ రమేష్ రావు, పొలంరాజు, కుంభం ప్రవీణ్‌గౌడ్, వంశీ నాయక్, దేవా తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నరసింహగౌడ్

ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సోనియా గాంధీ త్యాగం వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అశోక్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు, మార్కెట్ డైరెక్టర్ లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లిలో..

బిజినేపల్లి : మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో సోనియాగాంధీ చిత్రపటం వద్ద కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మండల అధ్యక్షులు మిద్దె రాములు, డీసీసీ ఉపాధ్యక్షులు ఎండి ముక్తార్, సింగిల్ విండో మాజీ చైర్మన్ మలిశెట్టి వెంకటస్వామి, అమృత్ రెడ్డి మైనార్టీ జనరల్ సెక్రెటరీ ఎండి నజీర్ తిరుపతయ్య కతి ఈశ్వర్ శ్రీకాంత్ పండ్ల పాషా జయ జయకృష్ణ మాజీ ఎంపీపీ రాములు. మిద్ది సూరి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లిలో..

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మధుగం నరసింహ యా దవ్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాణాసంచా కాల్చి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కబీర్, మాజీవైస్ ఎంపీపీ భీమ్ రెడ్డి, మాజీ సర్పంచులు సువర్ణ రామన్ గౌడ్, కోట్ల సురేందర్ మల్లేశ్వరం తిరుపతి నాగరాజు, శశికళ భాస్కర్ గౌడ్, కొండూరు గోపాల్, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు రామన్ గౌడ్, సింగిల్ విండో మాజీ చైర్మన్ ఖాజా మైనద్దీన్, అవుట ఎర్ర శీను, భోగ్యం నరసింహ నాయుడు, మాజీ వార్డ్ మెంబర్స్ వెంకటయ్య, మూలే కుమార్ పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని మరికల్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడ్డి ఇమాన్ గౌడ్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి మిఠాయిల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పుట్ట రాములు, హబీబ్, నరేంద్ర చారి, లచ్చ గౌడ్, అల్లాఉద్దీన్, నారాయణ, వడ్డే వెంకట స్వామి, పుట్ట చిన్నయ్య, జనుం పల్లి భద్ర య్య, బొల్లె రాములు, పుట్ట లింగస్వామి, మంగలి వెంకట స్వామి, బడా పాషా, సలాం, బింగి పర్వతాలు, నయూం పాష, బాలయ్య, ఆనంద్ గౌడ్, బాగ్దాద్ సలీం, జి నరసింహ, గాజుల కుర్మయ్య పాల్గొన్నారు.

తెలకపల్లిలో..

తెలకపల్లి : కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు, ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం రాత్రి మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో ఆ పార్టీ మండల నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అదేవిధంగా తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించడం పై హర్షం వ్యక్తం చేసి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి సంబరాలు చేశారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వారణాసి శ్రీనివాసులు, మహిళా నాయకులు మాజీ ఎంపిటిసి విజయలక్ష్మి, అనిత, శారద, మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.





కంటి వైద్య శిబిరం విజయవంతం



నవతెలంగాణ- బిజినేపల్లి

మండలంలో వెలుగొండ గ్రామంలో సోమవారం శంకర నేత్రాలయ చెన్నై మరియు చార్టెడ్ గ్లోబల్ సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంత మైంది. ఈ సందర్భంగా శిబిరం దాతలు మురళీరెడ్డి, బిందురెడ్డి మాట్లాడుతూ గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేసేందుకు గ్రామస్తులు సహాయ సహకారాలు కావాలని కోరారు. గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో తమ సంస్థ ద్వారా పాఠశాలకు తరగతి గదులు, పాఠశాల ఫర్నిచర్ డిజిటల్ క్లాస్ రూమ్స్, పాఠశాలకు కాంపౌండ్ నిర్మిస్తామని తెలిపారు. పాఠశాలకు ఇంకా ఏదైనా సహాయం అవసరమైతే తమ సంస్థ ద్వారా సహాయసహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. అదేవిధంగా ఈ గ్రామంలో పేద ప్రజలకు కంటిచూపు అందిస్తామని వారి ఆర్థిక పరిస్థితులు బాగాలేక ఆసుపత్రులలో చూయించుకోలేని స్థితిలో ఉండడం వల్ల తాము ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో ఉన్న పాఠశాలకు మా వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మిగతా గ్రామాల్లో కూడా మా సంస్థ ద్వారా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపడ్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జనంపల్లి శ్రీరాములు, మండల అభివృద్ధి అధికారి జి.కథలప్ప. విద్యాధికారి రఘునందన్ శర్మ మరియు గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ శిబిరం 10 రోజుల వరకు ఉం టుందని తెలిపారు. కార్యక్రమంలో జై మన్యంరెడ్డి, శ్రీధర్‌రెడ్డి అకౌంటెంట్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు సాధించిన యువకులకు సన్మానం



యువకులను సన్మానిస్తున్న కాలనీవాసులు

నవతెలంగాణ- అచ్చంపేట/ ఉప్పునుంతల

ఉప్పునుంతల మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన తిక్కల నాగరాజు గత నెలలో విడుదలైన గ్రూప్-4 ఫలితాల్లో జూనియర్ అసిస్టెంట్ ఇన్ కమిషనర్ ఆఫ్ సివిల్ సప్లై ఉద్యోగం సాధించాడు. ఇదే కాలనీ కి చెందిన శానమోని వెంకటేష్ డీఎస్సీ ఫలితాలో ఎస్జీటీ టీచర్ గా ఉద్యోగం సాధించారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువకులను సోమవారం కాలనీవాసులు అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిక్కుల బల్ రాం, అంతటి తిరుపతయ్య గౌడ్, కదిరి జంగయ్య, బోయ తిరుపతయ్య, రాంబాబు మెడమోని శ్రీను, ఎల్లయ్య యాదవ్, చిన్న జంగయ్య, శేఖర్ గౌడ్, భాస్కర్, బాలకృష్ణ, తిరుపతయ్య, రాముడు, పోశాలు, నివాస్, అంజి, మహేష్, శివ, లింగం, నాగార్జున ఉన్నారు.

ఈనెల 15న రజక వృత్తిదారుల ప్రథమ మహాసభ

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలో ఈనెల 15వ తేదీన రజక వృత్తిదారుల మహాసభలను నిర్వహిస్తున్నట్లు జిల్లా రజక వృత్తిదారుల సంఘం నాయకుడు ఇంద్రకంటి బాలస్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర, జిల్లాఅధ్యక్ష, కార్యదర్శులు, పలువురు పలువురు రజక వృత్తిదారుల సంఘం నాయకులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రజక వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలు, రజక వృత్తిదారుల భవిష్యత్ కార్యాచరణ, మండల నూతన కమిటీ తదితర అంశాలపై జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి రజక వృత్తిదారుల సంఘం నాయకులు రజకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

యువకులకు జైలు శిక్ష

నవతెలంగాణ -బిజినేపల్లి

మండల కేంద్రంలోని గత రెండు రోజుల క్రితం స్కూల్ అమ్మాయిలను వేధిస్తూ షీ టీంకు పట్టపడ్డ యువకులకు జైలు శిక్ష విధించినట్లు పోలీసులు తెలిపారు. గుడ్ల నర్వ గ్రామానికి చెందిన శివకుమార్ శ్రీశైలం వారం రోజులు జైలు శిక్ష విధించినట్టు న్యాయమూర్తి తెలిపారు. అమ్మాయిలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని అడిషనల్ ఎస్పీ సిహెచ్ రామేశ్వర్ హెచ్చరించారు.

బహుమతుల అందజేత

నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన బయో సైన్స్ టాలెంట్ టెస్ట్ లో ప్రతిబ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేసినట్లు ఎంఈఓ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ టెస్టులలో కేజీబీవీ ఇంగ్లీష్ మీడియం విద్యార్థిని హిందూకు మొదటిబహుమతి, సుజన రెండో బహుమతి గెలుచుకున్నారని, అలాగే తెలుగు మీడియంలో ముష్టిపల్లి జెడ్పిహెచ్ఎస్ విద్యార్థిని హర్షితకు మొదటి బహుమతి, అదే పాఠశాల చెందిన అనూష రెండవ బహుమతి అందుకున్నట్లు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
జోగులాంబ గద్వాల
మంగళవారం | డిసెంబర్ 10. 2024 | www.navatelangana.com

చిన్నోనిపల్లి పునరావాస సమస్యపై ఎంపీకి వినతి



నవతెలంగాణ- గట్టు

చిన్నోనిపల్లి పునరావాస సమస్యపై నాగర్ కర్నూలు ఎంపీ మల్లు రవికి, కాంగ్రెస్ ఇంచార్జ్ సరిత తో పాటు చిన్నోని పల్లి గ్రామస్తులు గద్వాల కలెక్టరేట్ లో కలసి వినతి పత్రం అందజేశారు. పునరా వాసంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని. పునరావాస కేంద్రం లోని ఇందిరమ్మ ఇండ్లు గ్రామంలోని వారందరికి మంజూరు చేయాలని వారు కోరారు.

అలంపూర్ అభివృద్ధికి సహకరించాలి

నవతెలంగాణ- అలంపూర్



అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ సమక్షంలో సోమవారం కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి దీపా దాస్ మున్షీ ని హైదరాబాదులోని ఆమె నివాసం నందు తెలంగాణ రాష్ట్ర టెలికాం అడ్వజరీ కమిటీ సభ్యులు ఎం.డి ఇస్మాయిల్ మర్యాదపూర్వకంగా కలిశారు. అలంపూర్ లో నిర్వహించవలసిన అభివృద్ధి పనులను వివరించి, అభివృద్ధికి సహకరించాలని కోరినట్లు ఇస్మాయిల్ తెలిపారు. వీరి వెంట నారాయణపురం సతీష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుడు అరెస్టు



నవతెలంగాణ గట్టు

మండల పరిధిలోని బల్గేరా గ్రామంలో పెండింగ్ బిల్లులు విడుదల చేయాలంటూ రాష్ట్రవ్యాప్తంగా మాజీ సర్పంచ్‌లు నిరసనలు భాగంగా సోమవారం చలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో గట్టు మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు బాసు హనుమంతు నాయుడు హైదరాబాద్ కు బయలుదేరుతున్న సమయంలో వారి స్వగృహంలో పోలీసుల హౌస్ అరెస్ట్ చేశారు .

13న జాబ్ మేళా

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాలలో ఐ.టి.ఐ పాసైన 18 నుండి 29 సంవత్సరాల వయసు గల విద్యార్థుల కోసం అప్రెంటిస్/జాబ్ మేళా 13న గవర్నమెంట్ ఐ.టి.ఐ గద్వాలలో నిర్వహించబడుతుందని ఐ.టి.ఐ ప్రిన్సిపాల్ ఎస్.వి.వి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఐ.టీ.సీ ఫుడ్ ప్రాసెసింగ్, మెదక్, తెలంగాణ వారి ఆధ్వర్యంలో తేదీ 13.12.2024న అప్రెంటిస్/జాబ్ మేళా నిర్వహించబడుతుందని తెలిపారు.కావున ఆసక్తిగల విద్యార్థిని విద్యార్థులకు (18 నుండి 29 సంవత్సరాల వయసు కలవారు) ఈ నెల 13వ తేదీ ఉదయం 10 గంటలకు తమ యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకొని గవర్నమెంట్ ఐ.టి.ఐ గద్వాల, ఫార్మర్స్ గెస్ట్ హౌస్, మార్కెట్ యార్డ్ నందు హాజరు కాగలరని తెలిపారు.ఈ జాబ్ మేళా సంబంధిత వివరాలను మరియు ఇతర సమాచారం కోసం, విద్యార్థులు ఈ క్రింది నంబర్లను 9110523925,8341441763 సంప్రదించవచ్చని తెలిపారు.

సదరం క్యాంపులకు హాజరుకండి

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వికలాంగులకు సర్టిఫికెట్స్ కొత్తవి మరియు రెన్యువల్ కొరకు సదరం క్యాంపులు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నర్సింగరావు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సదరం క్యాంప్స్ ప్రతి మంగళ, బుధ, శుక్ర వారాలలో నెల మొత్తం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హత గల వికలాంగులు సర్టిఫికెట్స్ కొత్తవి పొందడానికి ముందే మీసేవ కేంద్రాలలో సదరం స్లాట్ బుకింగ్ చేసుకోవాలన్నారు. బుకింగ్ చేసుకున్నవారు నిర్ణయించిన తేదీలలో ప్రభుత్వ హాస్పిటల్ నందు హాజరు కావాలని అన్నారు. హాజరైన వారికి అదే రోజు సదరం సర్టిఫికెట్ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ క్యాంప్ లు ఈనెల 17,24,31 తేదీన కంటి వికలత్వం గల వారికి 11,18 తేదీలలో శారీరక వికలత్వం గల వారికి 12,19 తేదీలలో శారీరక మానసిక వికలత్వం వారికి 06,13,20,27 తేదీలలో చెవిటి, మూగ వికలత్వం గలవారికి క్యాంపులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

సొంత ఖర్చులతో రోడ్డు మరమ్మతులు



నవ తెలంగాణ - ఐజ రూరల్

అయిజ పురపాలక సంఘ వైస్ చైర్మన్ మాల నర్సింహులు తన సొంత ఖర్చులతో రోడ్డు నిర్మాణం చేపట్టారు.జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో శ్రీ తిక్క వీరేశ్వర స్వామి దేవస్థానం వెనుక మట్టి రోడ్డు ఉంది, అయితే వాగులో ఉన్న బ్రిడ్జి వర్షకాలంలో నీటి వరదకు ఆ బ్రిడ్జి పూర్తిగా దెబ్బతిన్నాడంతో ప్రజలకు, వాహనదారులకు రాకపోకలకు పూర్తిగా ఇబ్బందిగా మారాయన్నారు.ఇట్టి విషయం తెలుసుకున్న అయిజ పురపాలక సంఘ వైస్ చైర్మన్ మాల నరసింహులు స్వయంగా ఆ బ్రిడ్జిని పరిశీలించారు. అనంతరం హెచ్చుతగ్గులు ఉన్న రోడ్డును తన సొంత ఖర్చులతో ట్రాక్టర్లతో మొరం తోలించి డోజర్‌తో చదును చేయించారు. విషయమై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు,

అక్రమంగా ప్రహరీ నిర్మించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కురువ విజయ్ కుమార్

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రహరీ గోడ పక్కన అక్రమంగా నాలా నిర్మించిన వ్యక్తులపై చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణాలు తొలగించాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా. కురువ విజయకుమార్ కోరారు.గద్వాల జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ స్వాతంత్రం ఏర్పడినప్పటి నుంచి ఇక్కడి నడిగడ్డ రైతులు తమ వ్యవసాయ పంటలను అమ్ముకోవడం కోసం ఏర్పడిందన్నారు. మార్కెట్ మొదలైనప్పటి నుంచి పంటలను కొనుగోలు చేయడం కోసం కమిషన్ మర్చంట్స్ కు స్థలాలను మార్కెట్ యార్డు చట్టాల పరంగా ఎలాంటి వాణిజ్య అవసరాలకు కాకుండా కేవలం రైతుల నుంచి కొనుగోలు చేయుట కోసం కేటాయించారన్నారు. కానీ ప్రస్తుతం మార్కెట్ కు ఉత్తరం వైపు చింతలపేటకు వెళ్లే దారిలో దుకాణాలకు వెనుక వైపు ఉన్న వ్యవసాయ మార్కెట్ కాంపౌండ్ కూల్చి అక్రమంగా నాలాలను కొంతమంది ఉద్దేశపూర్వకంగా నిర్మించుకుని దానిమీద బ్రిడ్జి వేసి రోడ్డు వైపు షాపింగ్ కాంప్లెక్స్ లను నిర్మించే కుట్ర జరుగుతుంది. దానివలన వ్యవసాయ మార్కెట్ కు రక్షణ లేకుండా రైతుల పంటలు దొంగతనానికి గురయ్యే ప్రమాదం ఉంది. కావున అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న నాలాను తొలగించి దానికి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.



ప్రజావాణి దరఖాస్తులు సత్వర పరిష్కారం

అదనపు కలెక్టర్ నర్సింగరావు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి నారాయణ అన్నారు. సోమవారం ఐ.డి.ఓ.సి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పలు సమస్యలతో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల నుండి మొత్తం (42) దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి క్షుణ్ణంగా పరిశీలించి, అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఇంచార్జ్ ఆర్.డి.ఓ. శ్రీనివాస రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపంపిణి వ్యవస్థ ను బలోపేతం చేయాలి

- కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలి
- ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మద



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రం లో అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘము (ఐద్వా) ఆధ్వర్యంలో సోమవారం ప్రజా పంపిణి వ్యవస్థ ను బలోపేతం చేసి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలనీ కోరుతూ కలెక్టర్ కార్యాలయం లో అడిషనల్ కలెక్టర్‌కి వినతి పత్రం ఇచ్చారు.. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మద మాట్లాడుతూ జిల్లా లో గతం లో రేషన్ కార్డుల సర్వే నిర్వహించము. ఆ సందర్భంగా చాలా గ్రామాలలో ప్రజలు ఒక్కొక్క కుటుంబంలో రెండు లేదా మూడు కుటుంబాలు నివాసం ఉంటున్నారు చాలా కుటుంబాలలో కొత్తగా పిల్లలు కూడా పుట్టి పెరగడం జరుగుతుంది. దాదాపు 8 సంవత్సరాల నుండి ఎలాంటి కొత్త రేషన్ కార్డులు విడుదల చేయలేదు రేషన్ కార్డులో చేర్పులు మార్పులు కూడా చేయలేదు వేల కుటుంబాలకు రేషన్ కార్డు లు లేనందు వాళ్ళ ప్రభుత్వ పథకాలు అందడం లేదు. అదేవిధంగా పెరుగుతున్న నిత్యవసర ధరలతో ప్రజలు ముఖ్యంగా మహిళలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. చౌక దుకాణాల్లో 14 రకాల నిత్యవసర వస్తువులు ఇవ్వాలి. చౌక దుకాణాలపై అధికారులు పరివేక్షణ ఉండాలి. ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలి రేషన్ కార్డు నందు పేరు ఉన్న ప్రతి వ్యక్తికి 10 కిలోల సన్న బియ్యం ఇవ్వాలి అని డిమాండ్ చేస్తూ అదనపు కలెక్టర్‌కి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గద్వాల ఐద్వా మండల కార్యదర్శి రాణి ,లక్ష్మి, నర్సమ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణు-అలంపూర్

అలంపూర్ పట్టణంలోని హరిత టూరిజం హెూటల్ నందు సోమవారం టీఎస్ యుటిఎఫ్ జోగుళాంబ గద్వాల జిల్లా మహాసభలను ఆ సంఘం నాయకులు తిప్పన్న అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అలంపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ వెంకటెష్, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు రవిప్రసాద్ గౌడ్, రవికుమార్, రాష్ట్ర మాజీ కోశాధికారి కిష్టయ్య హాజరయ్యారు. ఈ మహాసభలో గడిచిన ఉపాధ్యాయ ఉద్యమ కార్యక్రమం పై సమీక్ష నిర్వహించి, భవిష్యత్తులో నిర్వహించనున్న కార్యక్రమాల పై చర్చించి పలు తీర్మానాలను ఆమోదించారు. ఈ కార్యక్రమంలో ఐజ ఎంఈఓ రాములు, యుటిఎఫ్ సీనియర్ నాయకులు మాబుసాబ్, సలీం, సుజ్ఞానం, తదితరులు పాల్గోన్నారు.

నూతన కమిటీని ఎన్నిక



జిల్లా అధ్యక్షులుగా డి.రమేష్ , ప్రధాన కార్యదర్శిగాఎం.గోపాల్, ఉపాధ్యక్షులుగా కుమార్ నాయుడు, చంద్ర కాంత్, హుస్సేన్, ఆంజనేయులు,వనిత, రజిని, తిలక్, లక్ష్మణ్, డబ్ల్యూఎఫ్ ఎఫ్ కన్వీనర్ గా భీసన్న, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా చంద్రశేఖర్ గౌడ్,కోశాధికారిగా వెంకటరమణ, జిల్లా కార్యదర్శులుగా రాజశేఖర్, భీసన్న, తిప్పన్న, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

తెలంగాణ తల్లిని అవమానిస్తే ఖబడ్దార్: టిఆర్ఎస్వి



నవతెలంగాణ -జోగులాంబగద్వాల

తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతినే విదంగా వ్యవహారిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మొండి వైఖరికి నిరసనగా సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో రాష్ట్ర నాయకులు డా.కురువ విజయ్ కుమార్, టిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువపల్లయ్య నాగర్ దొడ్డి వెంకట రాములు ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ అంటేనే బతుకమ్మ గుర్తుకు వస్తుంది అని అలాంటి బతుకమ్మ ఆనవాళ్ళ తొలగించడం అన్యాయ మన్నారు.2007 లో తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ తల్లి ప్రతిరూపాన్ని ఆనాడు తెలంగాణ కవులు, కళాకారులు, విద్యావంతులు, ప్రొఫెసర్లు, తెలంగాణ ఉద్యమకారులు ఎన్నో చర్చలు జరిపి తెలంగాణతల్లి విగ్రహాన్ని ప్రతిష్టించారని అలాంటి తెలంగాణ తల్లివిగ్రహాలు తెలంగాణాలో కొన్ని వేల గ్రామాలలో ఉన్నాయి అని ఉద్యమ సమయంలో వేల విగ్రహాలకు ప్రస్తుత ఎమ్మెల్సీ ప్రో.కోదండరాం ప్రతిష్టించి పూలదండలు వేశారని మరి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెడుతున్న విగ్రహాన్ని ఎలాసమర్థిస్తారని కోదండరాంను ప్రశ్నించారు.సహజంగా ఎవరికీ ఐనా ఒకే తల్లి ఉంటుంది అని కానీ రేవంత్ రెడ్డికి మాత్రం తెలంగాణకు ఇద్దరు తల్లులు ఉన్నట్లు వ్యవహరిస్తున్నాడు అని గతంలో రేవంత్ రెడ్డి తెలుగుదేశంలో ఉన్నప్పుడు ఇదే సోనియాగాంధీ గారిని బలిదేవత అని అన్నారు ఇప్పుడు అదే సోనియాగాంధీ ని దేవత అని తెలంగాణ తల్లి అని రెండునాలుకల ధోరణితో మాట్లాడుతున్నాడు.సమాజంలో ఎవరికీ అయినా ఒకే తల్లి ఉంటుంది అని ఇద్దరు తల్లులు ఉండరని 4 సంవత్సరాలతరువాత నేడు ప్రతిష్టించే కాంగ్రెస్ తల్లిని మాపార్టీ ఆధ్వర్యంలో గాంధీభవన్ కు భద్రంగా పోలీస్ ఎస్కార్టుతో తరలిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

సోనియాగాంధీ 79వ జన్మదినోత్సవ వేడుకలు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా హాస్పిటల్ లో సోమవారం సోనియాగాంధీ 79 వ జన్మదినోత్సవ వేడుకలు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రిలో బండ్ల సాయి సాకేత్ రెడ్డి గర్భిణీలకు పండ్లు బ్రెడ్డు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోనియమ్మ పుట్టినరోజు కేక్ ను కట్ చేసి సీనియర్ నాయకులకు తినిపించి సంబరాలు జరుపుకున్నారు.

ధరూర్ : మాజీ ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియా గాంధీ కి జన్మదిన సందర్భంగా జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ ఆధ్వర్యంలోజోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ సర్కిల్ నందు పట్టణ మున్సిపల్ చైర్మన్ బి.ఎస్. కేశవ్. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సీనియర్ కౌన్సిలర్ గంజిపేట్ శంకర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కటింగ్ చేసి సోనియా గాంధీ చిత్రపటాన్నికి క్షీరాభిషేకం నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్, సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లత్తిపురం వెంకట్రామిరెడ్డి,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, ఆనంద్ గౌడ్,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆర్.తిరుమలేష్,కౌన్సిలర్ శ్రీమన్నారాయణ,మహేష్, ఎల్లప్ప, ఖలీం,సురేష్,కౌటేష్ జగదీష్,నాగరాజు,కృష్ణయ్య గౌడ్, తిమోతి,పెదొడ్డి రామకృష్ణ, మ్యదం రామకృష్ణ, కౌసర్ బేగ్,ఇమ్మనేయిల్,బిల్డర్ రామకృష్ణ,జయకృష్ణ,వెంకటస్వామి ఆచారి,కిఫాయిత్,ఇసుక పరుశ,నారాయణ, కృష్ణ, నాగ రాజు ,మార్కెట్ చైర్మన్ హనుమంతు, మునిసిపల్ వైస్ చైర్మన్ బాబర్, మార్కెట్ వైస్ చైర్మన్ శ్రీకాంత్, మాజీ మార్కెట్ చైర్మన్ గడ్డం కృష్ణ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, కౌన్సిలర్లు మురళి, విష్ణు ప్రియ దౌలు పాల్గొన్నారు.

నర్వ: నర్వ మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలిలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అగ్ర నాయకురాలు తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ 78వ పుట్టినరోజు ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాదిరెడ్డి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రోగులకు పండ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నర్వ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతోపాటు వివిధ గ్రామాల అధ్యక్షులు,యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి రూరల్ : కాంగ్రెస్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్ లో సోమవారం నాడు సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా. ఆమె చిత్రపటం ముందు భారీ కేకును కట్ చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఒకరికొకరు కేకులు తినిపించుకుంటూ ఆమె జన్మదిన వేడుకలను ఎంతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, సమన్వయకర్త లక్కాకుల సతీష్ లు మాట్లాడుతూ. ఆరు శతాబ్దాల తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి నేటి తెలంగాణ అభివృద్ధి ప్రస్థానానికి కారణమైన సోనియాగాంధీ జన్మదిన వేడుకలను పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగిందని వారన్నారు గతంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు ఆమె ప్రధాన మంత్రి అయ్యే అవకాశం ఉన్న ఆమె ఆ పదవిని త్యాగం చేసి మన్మోహన్ సింగ్ ను ప్రధానిగా చేశారని అలాంటి గొప్ప మనసున్న వ్యక్తి అని ఆమెను కొనియాడారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్ల సత్యం సాగర్, నక్క రాములు, జయసుధ మధు గౌడ్, సుమిత్ర యాదగిరి, విభూతి నారాయణ ,సత్యమ్మ శరవంద ,చంద్రకళ ఎల్ఐసి కృష్ణ ,నందిమల్ల భువనేశ్వరి శ్యామ్ ,జంపన్న ,వినోద్ గౌడ్, తదితరులు ఉన్నారు.

ఆలయ హుండీ లెక్కింపు

ఆలయానికి చేకూరిన 1 కోటి 6లక్షలు ఆదాయం

నవతెలంగాణ- అలంపూర్

జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాల హుండీలను సోమవారం లెక్కించారు. జోగులాంబ అమ్మవారి ఆలయ హుండీ ద్వారా 87 లక్షల, 2 వేల 578 రూపాయలు, బాల బ్రహ్మేశ్వర ఆలయ హుండీ ద్వారా 18 లక్షల 63 వేల 642 రూపాయలు, అన్నదాన సత్రం హుండీ ద్వారా 38వేల 216 రూపా యలు, మొత్తం కలిపి 1 కోటి 6 లక్షల 4 వేల 436 రూపాయల ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్య నిర్వాహణాధికారి పురేందర్ కుమార్ తెలిపారు. వీటితో పాటు విదేశీ కరెన్సీ యూఎస్ డాలర్స్ 17, ఆస్ట్రేలియా కరెన్సీ 5, స్వీడన్ కరెన్సీ 1000, మిశ్రమ బంగారు 61 గ్రాములు, మిశ్రమ వెండి 513 గ్రాములు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం మహబూబ్ నగర్ దేవాదాయ శాఖ సహాయ కమీషనర్ మధనేశ్వర్ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించబడినది. ఈ కార్యక్రమము నందు ఆలయ కార్యనిర్వహణాధికారి పురేందర్ కుమార్, ఛైర్మెన్ బి. నాగేశ్వర్ రెడ్డి, ధర్మకర్తలు జగన్ మోహన్ నాయుడు, నాగ శిరోమణి, విశ్వనాథ రెడ్డి, జగదీశ్వర్ గౌడ్, గోపాల్, జి. వెంకటేశ్వర్లు, ఆలయ ఉప ప్రధాన అర్చకులు, ఎక్స్ అఫిషియో సభ్యులు డి. ఆనంద్ శర్మ, అర్చకులు, సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజలు, గద్వాల్, కొత్తకోట, కర్నూలు, హైదరాబాద్ కు చెందిన పలు సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



అంగన్వాడీ భవనానికి ఎమ్మెల్యే భూమిపూజ

నవతెలంగాణ- పెబ్బేరు

అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడిమేగా రెడ్డి సోమవారం శ్రీరంగాపూర్ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో తూడి మేఘారెడ్డి పర్యటించి చౌరస్తాలో గల మహర్షి వాల్మీకి విగ్రహం కు పూలమాల అలంకరణ చేసి, అక్కడినుండి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహంకు పూలమాల అలంకరణ చేశారు. అక్కడినుండి ప్రభుత్వస్కూల్ నందు వనపర్తి ఎమ్మెల్యే నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు.

ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి తన ధ్యేయమని గడిచిన ఒక సంవత్సర ప్రజాపాలన కాలంలో దాదాపు 200 కోట్ల రూపాయలు వనపర్తి నియోజకవర్గం అభివృద్ధికి మంజూరు చేయించానని కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజల ప్రభుత్వం అని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్క సామాన్యునికి న్యాయం జరుగుతుందని అన్నారు. వెంకటాపురం గ్రామంలో ఎలక్షన్ టైంలో నేను చెప్పిన మాటకు కట్టుబడి నేను ఒక సేవకుడిగానే పని చేస్తానని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి గ్రామ మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
నారాయణపేట
మంగళవారం డిసెంబర్ 10. 2024 www.navatelangana.com

నేడు చలో వైద్య కమిషనరేట్

-ఆశాలకు వేతనం18 ఇవ్వాలని అసెంబ్లీ సమావేశంలోనే అమలు చేయాలి

నవతెలంగాణ -నారాయణపేట

ఆశా కార్యకర్తల రెండు సంవత్సరములుగా పెండింగ్ లో ఉన్న లెప్రసి, పల్స్ పోలియో బిల్లులను వెంటనే విడుదల చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మేని ఫెస్టోలో పేర్కొన్న విధంగా కనీస వేతనం18 వేల రూపాయలు ప్రస్తుతం జరిగే అసెంబ్లీ సమావేశంలోనే అమలు చేయాలని కోరుతూ డిసెంబర్ 10న మంగళవారం చలో హైదరాబాద్ లోని కమిషనరేట్ వెళుతున్నట్లు ఆశా యూనియన్ పేట పట్టన ఆశలు నారాయణపేట జిల్లా కేంద్రం లో వైద్య శాఖ కార్యాలయంలో వైద్యాధికారి కి సోమవారము వినతి పత్రం సమర్పించారు.ఈ ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షులు బాలమణి, రాధిక, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించిన అడిషనల్ రెవెన్యూ కలెక్టర్

నవ తెలంగాణ నారాయణపేట



ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ బెన్ శాలం సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి సమావేశ మందిరం లో ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులను అదనపు రెవెన్యూ కలెక్టర్ బెన్ షాలం దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజావాణి, ప్రజాదర్బార్ కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిష్క రించాలని పేర్కొన్నారు. ప్రజావాణికి 27 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కొన్ని దరఖాస్తులను సంబంధిత అధికారులకు ప్రజావాణి సమావేశ మందిరంలోనే అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామచందర్, ఏవో జయసుధ ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలు

నవ తెలంగాణ- నర్వ



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్-2024 టోర్నమెంట్ మండల స్థాయికి చేరింది.సాట్స్ ఆధ్వర్యంలో బుధవారం నుంచి మండల స్థాయి లో పోటీలు ప్రారంభం కానున్నాయి.మొదటి అంచె పూర్తి చేసుకొని రెండో అంచె పోటీల కోసం ఏర్పాట్లు పూర్తయ్యాయి.గ్రామ స్థాయిలో తొలి మూడు స్థానాల్లో నిలిచిన జట్ల మధ్య రెండు రోజుల పాటు పోటీలు జరుగనున్నాయి. అథ్లెటిక్స్, ఖోఖో, కబడ్డీ,వాలీబాల్, ఫుట్‌బాల్,బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్ వంటి క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ శ్రీనివాసులు తెలిపారు.మొత్తము 5 పాఠశాలల నుండి 20 టీములు మండల స్థాయి పోటీల్లో పాల్గొననున్నాయి.

నేడు పండుగ సాయన్న వర్ధంతి

నవతెలంగాణ నారాయణపేట

ఉమ్మడి పాలమూరు జిల్లా మట్టి బిడ్డ బహుజన బాంధవుడు పండుగ సాయన్న 89వ వర్ధంతి వేడుకలను పేట జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో నేడు మంగళవారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు సరాఫ్ నాగరాజు సోమవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. కాబట్టి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, పట్టణ ప్రజలు, ముదిరాజ్ బంధుమిత్రులు నేడు మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రతి ఒక్కరూ హాజరై వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని కోరారు. వర్ధంతి వేడుకలకు పిలిస్తే కాదు, తెలిస్తే రావాలనే నినాదంతో ప్రతి ఒక్కరు ఈ యొక్క వర్ధంతి కార్యక్రమానికి హాజరై ఘనంగా నివాళులు అర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముదిరాజ్ అధ్యక్షులు బి. వెంకటయ్య, ఏఎంసి వైస్ చైర్మన్ కొనంగేరి హనుమంతు, మత్స్యకార అధ్యక్షులు ఏ. కాంత్ కుమార్, మాజీ కౌన్సిలర్ మారుతి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండండి

- హెడ్ కానిస్టేబుల్ బలరాం.



నవతెలంగాణ - మక్తల్

మక్తల్ టౌన్ లో ప్రజలకు సామాజికాంశాలైన సైబర్ నేరాలు, దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, బాల్యవివాహాలు చేయరాదని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, డయల్100 కాల్స్ పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ బలరాం మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లు సులభంగా డబ్బులు సంపాదించాలని, తప్పుడు మార్గాలను ఎంచుకొని, వివిధ రకాల సైబర్ నేరాలతో అమాయక ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. సైబర్ నేరాల నుండి బయటపడాలంటే అవగాన ఒక్కటే మార్గం అని, సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. వాట్స్ అప్, ఇంస్టాగ్రామ్, ఫేస్ బుక్ వంటి సోషల్ మీడియాల ద్వారా వచ్చే అనుమానిత లింక్ లను, ఫైల్స్ ఓపెన్ చేయరాదన్నారు. ఈడి అధికారుల మంటూ వచ్చే కాల్స్ కు భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఏ పోలీస్ కానీ, మరే ఇతర దర్యాప్తు సంస్థలు గాని డబ్బు అడగవని అన్నారు. కార్యక్రమంలో మక్తల్ పోలీసులు మహేష్, అరుణ్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఘన సన్మానం



నవ తెలంగాణ -నర్వ

హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో నర్వ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు వైష్ణవి,గంగోత్రిలు ప్రతిభ కనబరచి ఒకరు గోల్డ్ మెడల్ ఒకరు సిల్వర్ మెడల్ సాధించారు.హైదరాబాదులోని యూసుఫ్ గూడా లో ఆదివారం నిర్వహించిన మార్షల్ ఆర్ట్స్ కరాటే కటాస్ విభాగంలో ఈ మెడల్స్ సాధించినట్లు మాస్టర్ తెలిపారు.గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ మెడల్స్ అందజేసి శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ అనేది మనల్ని మనం రక్షించుకునేందుకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మధుసూదన్, ఉపాధ్యా యులు మన్యం,రఘు, ప్రకాష్,రాజు,మల్లేష్,మురళీ ప్రసాద్,శ్రీశైలం,విజయ్ కుమార్, సురేష్,స్నేహ,పిడి స్వరూప, విద్యార్థులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

నవ తెలంగాణ ఊట్కూ ర్

అక్రమంగా పిడిఎస్ బియ్యం నిలువ ఉంచినట్లు సమాచారం తెలుసుకుని పోలీస్ రెవెన్యూ శాఖ అధికారులు దాడి చేసి పట్టుకున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసు రెవెన్యూ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఈ విధంగా ఉన్నాయి మండలం, నిడుగుర్తి గ్రామానికి చెందిన. రాజశేఖర్ అక్రమంగా పీడీఎస్ బియ్యం కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం. వేంటనే పోలీస్ లతో కలిసి వెళ్లి అక్కడ ఉన్నా వ్యాపారస్తుని అదుపులోకి తీసుకొని సంబంధిత పిడిఎస్ 7 క్వాంటాల్ ల బియ్యంను స్వాధీనం చేసుకున్నారు. వ్యాపారి పై 6 ఏ కేసు నమోదు చేశామని తెలిపారు.



పాఠశాలలకు బోర్డులు కరువు

ప్రభుత్వం విద్యాశాఖకు కోట్లాది రూపాయలుమంజూరు చేస్తున్నామని దీంతో పాఠశాల అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నామని చెప్పున్న మరోపక్క పాఠశాల ప్రహడ గోడలకు ఏర్పాటుచేసిన ద్వారాల బోర్డు లకు పాఠశాల పేర్లు కరువైపోతున్నాయి సంవత్సరాలు అవుతున్న పాఠశాల బోర్డు రాయించలేని పరిస్థితి ఊట్కూరు లో ఉంది.



నవ తెలంగాణ ఊట్కూ ర్

ఊట్కూ ర్ మండల పరిధిలోని చిన్న పొర్ల గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల.మండల పరిషత్ పాఠశాలు దర్శనమిస్తున్నాయి గత ప్రభుత్వ హయాంలో మన ఊరు మన బడి పథకం కింద చిన్న పొర్ల గ్రామంలోని జడ్పీ హెచ్ఎస్ మండల పరిషత్ పాఠశాల ఈ రెండు పాఠశాలలు ఎంపికయ్యాయి అప్పట్లో పాఠశాల భవనాలకు మరమ్మతు పనుల చేసినప్పటికీ పాఠశాల కాంపౌండ్ వాల్ గేట్ దగ్గర పాఠశాల పేరుతో బోర్డు ఏర్పాటు చేసి పాఠశాల పేరు రాయాల్సిందిగా ఉండగా బోర్డు ఏర్పాటు చేశారు కానీ వాటిపై బ్లూ కలర్ వేసి గోల్డ్ లెటర్స్ తో పాఠశాల పేరు వ్రాయాల్సిందిగా ఉండగాకానీ మన ఊరు మన బడి కింద నిధులు సరిగ్గా రాకపోవటంతో పనులు చేసిన వారు డబ్బులు రాకపోవటంతో సగంలోని పని చేసి విడిచిపెట్టినట్లు పాఠశాల ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు అప్పటినుండి బోర్డు పై పాఠశాల పేరు లేని దిష్టిబొమ్మగా మారిపోయింది. జడ్పీహెచ్ఎస్ పాఠశాల పిఎం శ్రీ కింద పాఠశాల ఎంపికైనట్లు సమాచారం. ఇప్పుడైనా సమస్య పరిష్కారం అవుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

త్వరలో బోర్డ్ వ్రాయించడం జరుగుతుంది

పీఎం శ్రీ పథకం కింద జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఎంపిక అయిందని త్వరలో గోల్డ్ లెటర్స్ తో బోర్డు రాయించడం జరుగుతుందని అలాగే పాఠశాలలో గోడల పై పటాలు వేయించడం జరుగుతుందని పాఠశాల ఇంచార్జి ప్రధానో పాధ్యాయులు సత్యనారాయణ అన్నారు పాఠశాలలో నెలకొన్న చిన్న చిన్న పనులను దశలవారీగా పరిష్కారం చేయటం జరుగుతుందని ఆశ భావ వ్యక్తం చేశారు గతంలోమన ఊరు మనబడి పథకం కింద అప్పట్లో బిల్స్ రాని కారణంగా పనులు చేపట్టిన వారు సగం పని చేసి విడిచి పెట్టారన్నారు

ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ

గొర్ల పెంపకం దారుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ- నారాయణపేట



రాష్ట్ర ప్రభుత్వం గొర్ల పెంపకం దారుల సంక్షేమానికి కావాలసిన నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తుందని గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కన్వీనర్ కనకప్ప, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ కు సోమవారం గొర్ల కాపరుల సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం అవినీతి సాగుతో రెండో విడత గొర్రెల పంపిణీ చేయకుండా రెండేళ్ల తర్వాత డిడి లు వాపస్ ఇచ్చిందన్నారు. దీంతో గొల్ల కురుమల ఆర్థికంగా నష్టపోయారని అన్నారు. వివిధ ప్రమాదాల్లో ప్రతిరోజు వందలాది గొర్రెలు మృత్యువాత పడుతున్నాయి. ఎలాంటి నష్టపరిహారం ఇవ్వడం లేదన్నారు. జిల్లాలో గొర్రెలకు మేత దొరకక సుదూర ప్రాంతాలకు వలస వెళ్లడం జరుగుతుంది. వలస వెళ్లిన వారు అనేక ప్రమదాలకు గురైచున్నారు. గొర్ల, మేకల పెంపకం దారులు మృత్యువాత పడుతున్నారు. గోర్ల కాపరులకు రు.10 లక్షల పరిహారం ఇవ్వాలని అన్నారు. గొర్లకు ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా నట్టల నివారణ మందులు, వైద్యం అందించడం లేదన్నారు. పశు వైద్యశాలలో ఖాళీగా ఉన్న డాక్టర్, మరియు సిబ్బంది పోస్టులు వెంటనే భర్తి చేసి ఆసుపత్రి సమయపాలన పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉదయం 7 గంటలకు మార్చాలని డిమాండ్ చేసారు. 50 సంవత్సరాలు నిండిన గొర్ల కాపరులకు 5 వేల రూ. పించన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గొర్ల మేకల పెంపకం దారుల సంఘం నాయకులు మహేశ్, సంతోష్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలప్ప, రైతుసంఘం నాయకులు నర్సిములు, రాములు, హన్మంతు, వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

నేటి చలో హైదారాబాద్ విజవంతం చేయాలి

నవతెలంగాణ- కృష్ణ



నేటి చలో హైదారాబాద్ విజవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు పి ఆంజనేయులు ఆశ వర్కర్ల ప్రధాన డిమాండ్లను పరిష్కరించాలని నేటి చలో హైదరాబాద్ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి ఆంజనేయులు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరలతో సమావేశంలో మాట్లాడుతూ ఆశ కార్యకర్తలకు రెండు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న లెప్రసీ, పల్స్ పోలియో డబ్బులను వెంటనే చెల్లించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిఫెస్టో పేర్కొన్న విధంగా ఆశా కార్యకర్తలకు నెలకు 18 వేల వేతనం ప్రకటించాలని అదేవిధంగా పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలను వర్తింప చేయాలని ఆశల ప్రధాన డిమాండ్లను అమలు చేయాలని నేడు తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మద్యపానం సేవించి వాహనాలు నడప రాదు

- ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాలరాజు

నవ తెలంగాణ- నారాయణపేట



ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు రోడ్డు భద్రత నియమాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాలరాజు మాట్లాడుతూ వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. మద్యపానం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంటుందని, జాగ్రత్తగా వచ్చే వారి వాహనాలకు కూడా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. కావున వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికితే జరిమానా తో పాటు జైలుకు పంపించడం జరుగుతుందని తెలిపారు. మద్యపానం సేవించడం వల్ల ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఏక్కువ ఉంది, కాబట్టి వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని ట్రాఫిక్ కానిస్టేబుల్ తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు గోవింద్, వాహనదారులు, యువకులు పాల్గొన్నారు.

పేద విద్యార్థినికి ల్యాప్‌టాప్ అందజేత

- పేద విద్యార్థులను ఆదుకునేందుకు కృషి
- రాజ్ కుమార్ రెడ్డి

నవ తెలంగాణ ధన్వాడ

పేద విద్యార్థులు చదువుల్లో రాణించి ఉన్నత విద్యావంతులుగా తయారయ్యేందుకు భీష్మరాజ్ ఫౌండేషన్ కృషి చేస్తుందని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ కే.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తలారి వెంకటమ్మ-అశోక్ దంపతుల కుమార్తె తలారి సింధుజ బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతోంది. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేందుకు గాను తలారి సింధుజకు భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ల్యాప్‌టాప్ ను బహూకరించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చదువుకోవాలనే తపన ఉండి పేదరికంతో చదువుకు దూరం అవుతున్న విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహించేందుకు తమ ఫౌండేషన్ చేయూతనిస్తుందని తెలిపారు. అదేవిధంగా చదువుకు దూరమైన బడీడు పిల్లలను బడుల్లో చేర్పించేందుకు కంకణ బద్ధులమై ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. పేద విద్యార్థుల చదువులకు ఎలాంటి అవసరం ఉన్నా తమ సంస్థ సహాయ, సహకారాలు అందిస్తుందని వివరించారు.



భీష్మరాజ్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం: సింధుజ

తాను పోటీ పరీక్షలకు ప్రిపేరయ్యేందుకు ల్యాప్‌టాప్ అవసరం ఉంటుందని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డిని అడిగిన వెంటనే ల్యాప్‌టాప్ ను అందజేశారని విద్యార్థిని సింధుజ తెలిపారు. పేద విద్యార్థులను ఆదుకునేందుకు భీష్మరాజ్ ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని విద్యార్థిని సింధుజ తండ్రి అశోక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తిప్పన్న, గోపాల్, కృష్ణ, సుదర్శన్ రెడ్డి, వెంకటేష్, శివరాజ్, శ్రీనివాస్, నర్సింహ, సంతోష్, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులను చెల్లించండి

- మాజీ సర్పంచుల అక్రమ అరెస్టును ఖండించిన నాయకులు

నవ తెలంగాణ- ఊట్కూర్

మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లును దక్షిణాన చెల్లించాలని సర్పంచ్లకు అక్రమంగా అరెస్ట్ చేయడానికి వివరంగా ఖండిస్తున్నామని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపందా జిల్లా నాయకులు డివిజన్ కార్యదర్శి సలీం మండల కార్యదర్శి రామాంజనేయులు నాయకులు పాతపల్లి మాజీ సర్పంచ్ కృష్ణయ్య పెద్ద పొర్ల గ్రామ ఉపసర్పంచ్ ఈశ్వర్ ఒక ప్రకటనలో ఖండించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచులు తమకు అందవలసిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని చలో అసెంబ్లీ కార్యక్రమానికి రాష్ట్ర సర్పంచుల సంఘం పిలుపునిచ్చిన సందర్భంగా కార్యక్రమానికి వెళుతున్న మాజీ సర్పంచ్లను అరెస్టు చేసి బేగం బజార్ పోలీస్ స్టేషన్ కు తరలించారన్నారు అరెస్ట్ అయిన వారిలో నారాయణపేట జిల్లా కోటకొండ మాజీ సర్పంచ్ విజయలక్ష్మి ఉట్కూరు మండల పరిధిలోని బిజ్వార్ గ్రామ మాజీ సర్పంచ్ సావిత్రమ్మ వెంకట్ రెడ్డి తో పాటు పదిమంది నీ అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. గ్రామాల్లో గ్రామపంచాయతీ నిధులు ఎన్ఆర్ ఈ జి ఎస్ నిధుల క్రింద సిసిరోడ్ లు డ్రైనేజీలు గ్రామపంచాయతీ భవనాలు మన ఊరు- మనబడి లో భాగంగా టాయిలెట్స్ పాఠశాల భవనాలను నిర్వహింసి గ్రామ అభివృద్ధిలో భాగస్వాములైన మాజీ సర్పంచులు రెండున్నర ఏళ్ల నుండి బిల్లులు చెల్లించడం లేదని ఆరోపించారు లక్షలాది రూపాయలు పెట్టిన పెట్టుబడులు తిరిగి చేతికి రాక వడ్డీలు పెరిగిపోయి అప్పుల పాలై బిల్లులురాక సతమతమైపోయారని ఆరోపించారు కొత్త ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన బిల్లును చెల్లించకపోవడం దారుణమన్నారు మానసిక క్షోభ భను అనుభవించి అనేకమంది సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్న విషయాన్ని వారు గుర్తు చేశారు. ప్రభుత్వం మారిన తీరు మారలేదు బిల్లులు రాలేదు మాజీ సర్పంచుల పట్ల పక్షపాత ధోరణిని అవలంబిస్తూ వారి డిమాండ్లను నెరవేర్చక పోగా తమ డిమాండ్లు నెరవేర్చాలని ఆందోళన చేస్తున్న మాజీ ప్రజాప్రతినిధులను అరెస్టు చేయడం సరైంది కాదని అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని పెండింగ్ బిల్లుల చెల్లించాలన్నారు

ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ -మక్తల్

మక్తల్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొని మక్తల్ కాంగ్రెస్ పార్టీ తరపున సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాం క్షించారు. సోనియా గాంధీ చలువతోనే డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై తొలి ప్రకటన వెలు వడిందని, కేవలం సోనియా చొరవతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని నాయకులు గుర్తు చేశారు. రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ కి గుర్తుగానే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మారెడ్డి ,కట్ట సురేష్ గుప్త, గణేష్ కుమార్, ఏ రవికుమార్ , చంద్రకాంత్ గౌడ్ , గోలపల్లి నారాయణ, కావలి రాజేందర్, వాకిటి భాస్కర్, కట్ట వెంకటేష్ నాగరాజ్ ,కావలి ఆంజనేయులు, చందాపూర్ వెంకట రాములు, ఓబులేష్, చెన్నయ్య గౌడ్, ఫయాజ్, కల్వరి గోవర్ధన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు



క్రిష్ణా : తెలంగాణ తల్లి విగ్రహానికి ఘనంగా పూలమాలలతో పుష్పార్చన నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు. సోమవారం మండల పరిధిలోని టై రోడ్డు వద్ద ఉన్న తెలంగాణ తల్లికి పుష్పార్చన చేశారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో తెలంగాణలోకి ప్రవేశించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర తొలి తెలంగాణ తల్లి విగ్రహాని ప్రతిష్టాపన చేశారు, కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడి సంవత్సరం పూర్తి కావస్తున్న సందర్భంగా ప్రజాపాలనా విజయోత్సవల్లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు కృష్ణా మండల గుడెబల్లూర్ గ్రామ జాతీయ రహదారి 167 టై రోడ్డు వద్ద కాంగ్రెస్ నాయకులు విజయోత్సవాలను నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అగ్ర నాయకి సోనియాగాంధీ పుట్టినరోజును కేక్ కట్ చేస్తూ సంబరాలను చేసుకున్నారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటుకు పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి అనుమతి పొందిన రోజున గుర్తుకు తెలంగాణ తల్లి దినోత్సవంగా ఆచరించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, బోయ రవి, కట్ల సురేష్, చంద్రకాంత్ గౌడ్, నాయకులు యువజన సంఘం అధ్యక్షులు షేక్ సర్వరాజ్, పిట్టల సిద్ధప్ప, పల్లె సురేష్, నాగప్ప, ఆంజనేయులు గౌడ్, కృష్ణమూర్తి, వాకిట్ నారాయణ, తమప్ప, సంతోష్ గౌడ్, తదితరులు ఉన్నారు.

12న చలో హైదరాబాద్

- అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్

నవతెలంగాణ వనపర్తి రూరల్

అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిసెంబర్ 12న చలో హైదరాబాద్ కార్యక్రమానికి టీచర్లు, హెల్పర్లు పెద్ద సంఖ్యలో తరలిరావాలని జిల్లా అధ్యక్షురాలు జి .శారద ,జిల్లా కార్యదర్శి బి. నారాయణమ్మ పిలుపు నిచ్చారు. సీఐటీయూ జిల్లా కార్యాలయంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం జి. శారద అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షురాలు జి .శారద ,జిల్లా కార్యదర్శి బి. నారాయణమ్మ లు హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిసెంబర్ 12న చలో హైదరాబాద్ కార్యక్రమానికి టీచర్లు, హెల్పర్లు పెద్ద సంఖ్యలో తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ఐసిడిఎస్ ప్రైవేటీకరణ ఆలో చనను ఉపసమరించుకోవాలని, నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలన్నారు. క్రచ్ సెంటర్స్ ఆలోచనను వెనక్కి తీసుకోవాలని, గ్రాట్యూటీ, పిఎఫ్, ఈఎస్ఐ ఇతర సమస్యలను పరిష్కరించాలని, చివరి జీతం లో సగం పెన్షన్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. మినీ టీచర్స్ రాష్ట్రంలో 4,000 మంది ఉన్నారని వారిని మెయిన్ టీచర్ గా ప్రమోషన్ ఇస్తూ ఉత్తర్వులు ఇచ్చింది, కానీ నేటికీ హెల్పర్ జీతాలె ఇవ్వడం అన్యాయం అని వారు అన్నారు. ప్రభు త్వం ఇచ్చినా ప్రమోషన్ల ప్రకారం మెయిన్ టీచర్ వేతనం ఇవ్వాలని, మినీ సెంటర్లకు హెల్పర్ల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.రిటర్మెంట్ బెనిఫిట్ టీచర్ కు రెండు లక్షలు, హెల్పర్ కు లక్ష రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి జీవోలు ఇవ్వలేదని, ఇప్పటి కి టీచర్లకు లక్ష రూపాయలు హెల్పర్ కు 50,000 ఇవ్వడం అన్యాయమన్నారు.వనపర్తి జిల్లాలో పది నెలలుగా రూమ్ రెంట్లు సెంటర్ లో అద్దె లు ఇవ్వలేదని,టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్న దగ్గర ఇతర టీచర్లకు ఇన్చార్జి బాధ్యతలు ఇచ్చిన ఇన్చార్జి అలవెన్స్ ఇవ్వకపోవడం సరికాదన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏం. రాజు, సిఐటి యు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు అరుణ, పద్మ, జ్యోతి, సుమతి, రాణి ,విజయ, రజిత, అరుణ తదితరులు పాల్గొన్నారు.